# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
శనివారం 10, జూన్ 2023 | 16 పేజీలు




## నిరుపేదల అభ్యున్నతికి సంక్షేమ కార్యక్రమాలు

**రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



2లో...

## రాజకీయ తెరపైకి.. గుమ్మడి అనురాధ





### నర్సన్న బిడ్డకు అధికార పార్టీ ఆఫర్ ?

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం**

ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య కుమార్తె గుమ్మడి అనురాధను ప్రత్యక్ష రాజకీయాల్లోకి తీసుకొచ్చే ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ప్రస్థుతం ఉస్మానియా యూనివర్శిటీ లా కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతల్లో ఉన్న అనురాధను ప్రత్యక్ష రాజకీయాల్లోకి తీసుకొచ్చేలా అధికార పార్టీ వైపు నుండి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

ఇల్లందు ఏజెన్సీలో మూడు దశాబ్దాల పాటు మచ్చలేని నేతగా ప్రజలకు సేవలందించిన గుమ్మడి నర్సయ్య అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచిన విషయం విధితమే. చిన్ననాటి నుండి తండ్రి అడుగుజాడల్లోనే నడుస్తూ వచ్చిన అనురాధ ఉన్నత చదువుల ద్వారా తండ్రికి తగ్గ తనయగా పేరు తెచ్చుకున్నారు.

2లో...

## ఆ పార్టీతోనే.. ప్రయాణం



వారంలోగా హైదరాబాద్‌లో ప్రకటిస్తా

ఖమ్మంలో భారీ బహిరంగ సభ పెట్టుకుందాం

క్యాడర్‌కు స్పష్టమైన సంకేతాలిచ్చిన పొంగులేటి

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం**

తమ భవిష్యత్ రాజకీయ ప్రయాణం కాంగ్రెస్ పార్టీతోనే కొనసాగుతుందని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పకనే చెప్పారు.

2లో...



2లో...

## ఖమ్మంలో కమలం జెండా పాతితీరుతాం

**అమిత్‌షా సభను జయప్రదం చేయాలి**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్**

## కారు, లారీ ఢీ



2లో...

### ముగ్గురు దుర్మరణం

**వైరా, జూన్09, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా వైరా మండలం స్టేజిపినపాక గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై కారు, లారీ ఢీకొని ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం

2లో...



## లక్ష మందితో కొత్తగూడెం సభ

- ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు కమ్యూనిస్టులకే సాధ్యం
- దేశానికి బీజేపి ప్రమాదం సందేశాన్ని కోటి మందికి వినిపించాం
- 3 వేల గ్రామాలకు నేరుగా వెళ్లి సమావేశాలు, సభలు పెట్టాం
- ఖమ్మం మీడియా సమావేశంలో కూనంనేని

**ఖమ్మం, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలే ఎజెండాగా కొత్తగూడెంలో ఈనెల 11న లక్షమందితో భారీ ప్రజా గర్జన బహిరంగ సభ ఏర్పాటు చేశామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంలేని సాంబశివరావు తెలిపారు. శుక్రవారం ఖమ్మం సిపిఐ జిల్లా కార్యాలయం గిరి ప్రసాద్ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన సభకు ప్రజల సమీకరణ వస్తున్న స్పందన గురించి వివరించారు. దీనిపై ప్రజల్లో విస్తృతంగా

2లో...




## రాజకీయ తెరపైకి గుమ్మడి అనురాధ

(మొదటి పేజీ తరువాయి..)

తెలుగు రాష్ట్రాల్లో ఓ యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఎంపికైన తొలి ఆదివాసీ మహిళగా అనురాధ గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఉస్మానియా యూనివర్శిటీ లా కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతల్లో ఉన్న అనురాధను ప్రత్యక్ష రాజకీయాల్లోకి తీసుకొచ్చేలా అధికార పార్టీ వైపు నుండి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. త్యాగాల గడప నుండి అనురాధను రాజకీయాల్లో ప్రోత్సహించడం ద్వారా ప్రజలకు మంచి సంకేతం ఇచ్చినట్లవుతుందని భావిస్తున్న బీఆర్ఎస్ అధిష్టానం ఈ విషయమై అనురాధతో చర్చించినట్లు కూడా తెలుస్తోంది. అయితే ఈ విషయంపై అనురాధ తీసుకోబోయే నిర్ణయం కోసం ఆ పార్టీ వేచి చూస్తున్నట్లు సమాచారం. కాగా తమ ఆహ్వానానికి స్పందించి అనురాధ ప్రత్యక్ష రాజకీయాల్లో అడుగు పెడితే ఆమె సేవలను ఆపార్టీ ఎలా వినియోగించుకోబోతుందన్నది వేచి చూడాల్సి ఉంది.

## ఆ పార్టీతోనే.. ప్రయాణం

(మొదటి పేజీ తరువాయి..)

శుక్రవారం ఉదయం ఖమ్మంలో ఏర్పాటు చేసిన ముఖ్య అనుచరుల సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరితేనే మంచి భవిష్యత్ ఉంటుందని అనుచరులందరూ తమ అభిప్రాయాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో మీ మాటే నా మాట అంటూ కాంగ్రెస్‌లో చేరికపై స్పష్టమైన సంకేతాలిచ్చారు. వారం రోజుల వ్యవధిలోనే హైదరాబాద్ కేంద్రంగా ప్రకటన చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. చేరబోయే పార్టీలో విధి విధానాలు మాట్లాడుకున్నాక జాతీయ, రాష్ట్ర నేతలను ఆహ్వానించి ఖమ్మంలో కనీవిని ఎరుగని రీతిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసుకుందామని అన్నారు.

కార్యకర్తల మదితో ఏముందో తనకు అర్థమైందని వారి ఆకాంక్షల మేరకే తన నిర్ణయం ఉంటుందని పొంగులేటి స్పష్టం చేశారు. ఓ పార్టీలోకి పోతున్నామంటే కొందరు విందులు చేసుకున్నారన్నారు. సొల్లు కబుర్లు, జోకుడు గాళ్లు కూడా పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారని దానికి తన చిరునవ్వే సమాధానం అన్నారు. తన చిరునవ్వే సదరు నాయకులకు రాజకీయ సమాధానమని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి దండ వేస్తే శుద్ధి చేయించడం మీ నీచ సంస్కృతికి నిదర్శనం అన్నారు. ఇటువంటి నాయకులకు ప్రజలే తగిన సమాధానం చెబుతారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాదు.. యావత్ రాష్ట్ర ప్రజల దృష్టి మొత్తం ఖమ్మంపైనే ఉంద న్నారు. కార్యకర్తల అందరితో కలిసి రాజకీయ యుద్ధం చేస్తామన్నారు.

పదవే కావాలనుకుంటే 2018లోనే పార్టీ ఫిరాయించేవాడినని, గడిచిన నాలుగున్నరేళ్ల తనకు పదవి లేదనే ఆలోచనే రాలేదన్నారు. పార్లమెంట్ సభ్యుడిగా తానొక్కడికే పదవి ఉండేదని, కానీ ఇంతమంది ప్రజల అభిమానం తనకు దక్కేది కాదన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో ఖమ్మంలో మీటింగ్ ఏర్పాటు చేసి లక్షలాది మంది కార్యకర్తల సమక్షంలో పార్టీలో చేరుతానని స్పష్టం చేశారు. మనం చేరబోయే పార్టీ అగ్రనేతలందరూ ఖమ్మం వస్తారన్నారు. ఓ నెలా రెండు నెలలు ఇబ్బందులు ఉంటాయని తెలిపారు. పోలీసులు, అధికారులు కూడా గాలి ఎటు వీస్తుందో చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మంలో కమలం జెండా పాతితీరుతాం

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:

ఖమ్మంలో కమలం జెండా వికసింపజేయడానికి కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రానికి లక్ష్మీ కళ రావాలంటే కమలం పువ్వు వికసించాలని అన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడిపోయిన తెలంగాణకు కమలం పార్టీయే శ్రీరామ రక్ష అని అన్నారు. శుక్రవారం ఖమ్మం వచ్చిన బండి సంజయ్ అమిత్ షా సభ ఏర్పాట్ల గురించి స్థానిక నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యనేతలతో ఆయన మాట్లాడుతూ అమిత్‌షా మొదటిసారి ఖమ్మం వస్తున్నారని అన్నారు. ఇక్కడ పువ్వు వికసించాలి, అప్పుడే మనం మాట నిలబెట్టుకున్నవాళ్లమౌతాం అని అన్నారు. బీజేపీకి తిరుగులేదు. ప్రజల్లో ఆదరణ ఉంది. మనం బీజేపీ విధానాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలి అన్నారు. కమ్యూనిస్టుల గురించి ప్రస్తావిస్తూ అవి దాల్చా పార్టీలని వ్యంగ్య బాణాలు సంధించారు. వారు కూరగాయలు అమ్మేవారిని, కూలీలను పార్టీ ధర్నాలకు, సభలకు తీసుకొని వస్తారని, దాల్చా అంటే తెల్సా టోకెన్ ఇచ్చి హోటల్‌లో భోజనం పెట్టించి ప్రజలను ధర్నాలకు తీసుకొని వస్తారని, వారి పని అయిపోయిందని ఎద్దేవా చేశారు. వాటిని సూది దబ్బుడం లేని పార్టీలు అని కేసీఆర్ అన్న విషయాన్ని గుర్తు చేశారు. అయినప్పటికీ సిగ్గు లేకుండా కేసీఆర్‌తో కలిసి వెళ్లేందుకు సిద్ధపడుతున్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీ ఎదుగుదలను చూసి అనేక పార్టీలు ఓర్వలేక పోతున్నాయని, ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. దేశానికి నరేంద్రమోదీ, అమిత్‌షాల నాయకత్వం అవసరమని దేశ ప్రజలే కాకుండా ప్రపంచమే గుర్తించిందని అన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న భారత్‌వైపు ప్రపంచం చూస్తున్నదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు, తమిళనాడు కో ఇంచార్జ్ డాక్టర్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీ గరికపాటి మోహన్‌రావు, జిల్లా నాయకులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, సీనియర్ నాయకులు గెంటెల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలు

### మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి గతంలో ఎన్నడూ లేనివిధంగా నిరుపేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేసి అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ సంక్షేమ సంబరాల్లో భాగంగా ఖమ్మం నగరం దోరేపల్లి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం లబ్దిదారులతో ఏర్పాటు చేసిన సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమంలో మంత్రి ప్రభుత్వ ఉత్తర్వులు నెం. 58,59 క్రింద రఘునాథపాలెం మండలం 2, నగర పాలక సంస్థ పరిధి 28,30,31,32,34,46,48 డివిజన్‌లకు చెందిన లబ్ధిదారులకు 148 పట్టాలు, ఆసరా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి ఇళ్ళు, ఇండ్ల స్థలాల పట్టాలను అందించడం జరిగిందన్నారు. రెండు వేల మందికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందించడం జరిగిందన్నారు. గతంలో ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఏర్పరచుకొని పట్టాలు లేని పరిస్థితి ఉండేదని, స్థానిక కార్పొరేటర్లు, నగర మేయర్ సమన్వయంతో వాటికి పట్టాలు అందించడం జరిగిందన్నారు. దశాబ్ది ఉత్సవాలు పూర్తయిన వెంటనే స్వంత స్థలం కలిగిన వారికి స్వంత ఇళ్ల నిర్మించుకునేందుకు 3 లక్షల రూపాయలను అందించే ప్రక్రియను త్వరలోనే రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో మరో 11 వందల మంది దళిత కుటుంబాలకు దళితబంధు లబ్ధి చేకూర్చడం జరుగుతుందని మంత్రి తెలిపారు. రజకులు ఇస్త్రీ షాపులకు, నాయిబ్రాహ్మణులకు సెలూన్‌లకు 250 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్‌ను అందించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి రాష్ట్ర ముఖ్యమంత్రి కుల చేతి వృత్తులపై జీవనం సాగిస్తున్న వారికి ప్రభుత్వం రూ. 1 లక్ష ఆర్థిక సహాయం అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. 1001 గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. బిసి గురుకులాల్లో ఒక విద్యార్థిపై రూ. 1 లక్ష 25 వేలు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. విపత్కర పరిస్థితుల్లో కూడా పేదల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు రూ. 100.90 కోట్లు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సహకారం నిరంతరాయంగా కొనసాగించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడు, సామాన్యుడు ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, వారి అభివృద్ధి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉందని, అందుకే ప్రజా సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు వారి కోసం ఖర్చు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఇంతకు ముందు రూ. 200లు ఉన్న వృద్ధాప్య పింఛన్‌ను 2016కు పెంచిన ఘనత మన ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. గొల్ల, కురుమలు ఆర్థిక పరిపుష్టి సాధించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం గొర్రెల యూనిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టిందని, రెండవ విడతల్లో రూ. 6,085 కోట్లతో 3.38 లక్షల మంది లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ప్రభుత్వం అందించిన గొర్రెల పథకంతో గొల్ల కురుమలు రూ. 8 వేల కోట్ల సంపద ఆర్జించాలని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ జీవో 58,59 పథకం క్రింద ఎలాంటి అదరువుల లేని నిరుపేదలు ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్నన వారికి ప్రభుత్వం వారి ఇంటిపై వారికి హక్కులు కల్పించాలనే సంకల్పంతో ఖమ్మం నగరంలో ఇప్పటి వరకు 2 వేల 500 మందికి పేదలకు పైగా పెద్ద ఎత్తున పట్టాలను అందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, పశు సంవర్ధక శాఖ జెడి వేణుమనోహర్, బిసి వెల్ఫేర్ అధికారి జ్యోతి, కార్పొరేటర్‌లు పగడాల నాగరాజు, శ్రీవిద్యా, కర్నాటి కృష్ణ, రాంమోహన్‌రావు, శ్రీకాంత్, శ్రీదేవి, వెంకటేశ్వర్లు, జ్యోతిరెడ్డి, హుస్సేన్, శ్రీనివాస్, లక్ష్మి, గోవిందమ్మ, ఉమారాణి, కమల, రోజ్‌లీనా, విజయనిర్మల, సరస్వతి, వైష్ణవి, రోషిని, కరుణ, రమ, లక్ష్మి, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కారు, లారీ ఢీ

(మొదటి పేజీ తరువాయి..)

చెందారు. కల్లూరు మండలం వాచానాయక్ తండాకు చెందిన బానోతుబాబు కుటుంబ సభ్యులతో తన చిన్నారి అక్షరాభ్యాసం కోసం బాసర సర్వశ్రీ దేవాలయానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో ఖమ్మం నుంచి కల్లూరు మండలం వాచ్యానాయక్ తండా వెళుతున్న కారును తల్లాడ వైపు నుంచి వైరా వస్తున్న లారీ అతివేగంగా ఢీకొనడంతో ఈ ఘోర ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఒకటిన్నర ఏళ్ళ పాప బానోతు శ్రీవల్లి, పాప తల్లి బానోతు అంజలి(30), పాప తాతా అజ్మీర రాంబాబు(58) మృతి చెందారు. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయింది. వీరితో పాటు ప్రయాణిస్తున్న బానోతు బాబు, బానోతు రాణి, బానోతు ప్రవీణ్, బానోతు స్వాతి, బానోతు కార్తికేయకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రమాద విషయం తెలిసిన వెంటనే వైరా ఏసిపి రెహమాన్, సిఐ సురేష్, ఎస్సై శాఖమూరి వీరప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఖమ్మం తరలించి కేసు నమోదు చేశారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన వారు మృతి చెందడం ఆ గ్రామం శోకసంద్రంలోకి మునిగిపోయింది.

## లక్ష మందితో కొత్తగూడెం సభ


(మొదటి పేజీ తరువాయి..)

ప్రచారం చేశాం. ప్రజల నుండి మంచి స్పందన కనిస్తుంది.. ఉమ్మడి జిల్లా నుండి ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు సిద్ధపడుతున్నారు. రెడ్ షర్ట్ వాలంటీర్లు, ఎర్ర చీరలు ధరించిన మహిళలు కళాకారుల బృందాలు, ఈ సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని సాంబశివరావు పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై తమ పార్టీ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. కర్ణాటక ఎన్నికల తర్వాత బీజేపీ ఆగడాలకు కళ్లెం పడే రోజులు ఎంతో దూరంలో లేవని స్పష్టమైందని విశ్వాసం వ్యక్తం చేశారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రజాసమస్యలు ఏమి లేనట్లు కేవలం మతం ప్రాంతాలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకుంటుందని బీజేపీ విధానాలను దుయ్యబట్టారు. బీజేపీ వైఖరి ప్రజలకు అర్థం అయిందని ఇందులో కమ్యూనిస్టులు నిర్వహించిన పాత్ర విస్మరించరాదని అన్నారు. రాజకీయాల్లో అవినీతి, అక్రమాలు, మతోన్మాదం, విచ్ఛిన్న రాజకీయాలు పెంచి పోషిస్తున్న బీజేపీ పాలకులకు బుద్ధి చెప్పాలని సాంబశివరావు పిలుపు నిచ్చారు. అందుకే తాము దేశంలో అవినీతి రహిత పాలనా కోసం డబ్బులేని రాజకీయాల కోసం దామాషా పద్ధతిన ఎన్నికలు జరగాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. తమ డిమాండ్ న్యాయబద్ధమైనది. తాత్కాలికంగా అది నెరవేరక పోవచ్చు కానీ అంతిమ విజయం మాత్రం నీతి, న్యాయానిదేనని అన్నారు. రామజన్మ భూమి అయోధ్య, మున్సిపాలిటీలో సిపిఐ 6 వార్డులు గెలిచిందని అందులో గుడి ఉన్న వార్డ్ కూడా ఉందని సాంబశివరావు తెలిపారు. రాముడు పేరుతో రాజకీయాలకు ఇక కాలం చెల్లిందని అన్నారు.రాష్ట్రంలో సమస్యలు గురించి కమ్యూనిస్టులు స్పందించడం లేదని వారికి సమాధానంగా పోడు భూముల విషయంలో , ప్రభుత్వం చెప్పేదానికి చేసేదానికి పొంతనలేదని తప్పు పట్టారు. మొదట 14 లక్షల ఎకరాలు పోడు భూమి సాగులో ఉందని చెప్పిన ప్రభుత్వం తర్వాత 11.50 లక్షల ఎకరాల అని చెప్పి ఇప్పుడు రాని సంఖ్య 4 లక్షలు అంటుందని ప్రభుత్వ విధానాలపై అసహనం వ్యక్తం చేశారు. అందరికి గూడు, వైద్యం, విద్య, వృద్ధులకు గ్యారంటీ పెన్షన్ పథకం అమలు చేయాలని సాంబశివరావు డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంత్‌రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్, సీపీఐ జిల్లా నాయకులు జమ్ముల జితేందర్‌రెడ్డి జానిమియా కరుణాకర్‌లు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో జల బిందెల మహోత్సవం

### తొడేళ్లగూడెంలో నేడు ముత్యాలమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ట

డోర్నకల్, ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండల పరిధిలోని తొడేళ్లగూడెంలో శ్రీ ముక్కుడు ముత్యాలమ్మ తల్లి పోతురాజు విగ్రహ పునఃప్రతిష్ట మహోత్సవంలో భాగంగా శుక్రవారం విగ్రహాలకు భక్తిశ్రద్ధలతో జల బిందెల మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. శనివారం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహి ంచనున్నారు. గ్రామం నుంచి ఊరేగింపుగా వెళ్లి జలబిందెతో జలాభిషేకం నిర్వహించారు. నూతనంగా నిర్మించిన దేవాలయంలో నేడు విగ్రహ పునఃప్రతిష్ట మహోత్సవం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో యల్లమద్ది జగన్ మోహన్‌రావు, యల్లమద్ది వెంకయ్య, చెక్కల నాగేశ్వరరావు, లింగనబోయిన సహదేవ, వెంకన్న, ఉపసర్పంచ్ పవన్, చినాల నాగయ్య, ముదకర్, తాళ్లూరి శ్రీనివాస్, మాధవరావు, ఎంపీటీసీ యలమద్ది సత్యవతి, గుణగంట్ల రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం డబ్బులు కోసం రైతులు ఎదురుచూపులు

*కల్లూరు, జూన్ 09, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్ముకున్న రైతులు గత 40 రోజుల నుంచి రైతుల ఖాతాలలో నగదు పడనందున రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని 24 సొసైటీలు, 4 ఐకెఇ కొనుగోలు కేంద్రాలలో సుమారుగా 8 వేల మంది రైతులు తమ యొక్క ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో అమ్ముకున్నారు. ఎకరం, రెండు ఎకరాలకు సంబంధించిన రైతుల ఖాతాలలో నగదు పడినవి. కానీ మూడెకరాలు పైనున్న వారికి నగదు సుమారుగా రూ. 12 కోట్లకు పైగా నగదు పడాల్సి ఉందని అధికారులు తెలుపుతున్నారు. వారంలో రైతులుఖాతాలలో అమ్ముకున్న ధాన్యానికి ధర ప్రకారం రైతులు వారి వారి ఖాతాలలో పడాల్సి ఉంది. కానీ 40 రోజులు దాటినా కూడా నగదు పడనందున రైతులు తమ అవసరాల కోసం నగదు పడనం దున నగదు కోసం ఇబ్బందులు పడుతున్నారు. కల్లూరు మండల పరిధిలోని చిన్నకోరుకొండి, పోచవరం, చెన్నూరు, కల్లూరు, కొర్లగూడెం, ఆయా సొసైటీలలతో పాటు ఐకెపి కొనుగోలు కేంద్రాలైన కొర్లగూడెం, పుల్లయ్యబంజర, లక్ష్మీపు రం, బత్తులపల్లి కేంద్రాలలో మూడు ఎకరా లకు పైబడిన పండించిన రైతులకు నేటికీ నగదు పడనందున సొసైటీలు ఐకెపి కొనుగోలు కేంద్రాలు అధికారుల చుట్టూ రైతులు 40 రోజుల నుంచి ప్రదక్షిణలు చేస్తున్నారు. ఇదేమి అని అడిగితే పడతాయి.. కొద్ది రోజులు ఆగండి.. రేపు, ఎల్లుండి అంటూ సమాధానమిస్తూ దాటేస్తున్నారు. తమ అవసరాల కోసం అప్పులు చేసి పంటలు పండిస్తే ఒక వైపు అప్పుల వారు మరోవైపు దుకాణదారులు ఒత్తిడి చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారని మరో వైపు ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నందున వేసవి దుక్కులు సేంద్రీయ ఎరువులకు పొలాలు సిద్ధం చేసుకునేందుకు ఖర్చులకు పెట్టుబడికి తమ దగ్గర లేవని రైతులు వాపోతున్నారు. సివిల్ సప్లై అధికారులు, సంబంధిత శాఖ అధికారులు రైతులకు ధాన్యం డబ్బులు ఖాతాలలో నగదు వేసి ఆదుకోవాలని అవసరాలు తీర్చాలని కోరుతున్నారు. లేనిచో రోడ్డెక్కి ఆందోళన చేస్తామని రైతులు పేర్కొంటున్నారు.

# యంత్ర ప్రతిష్ఠా కార్యక్రమాలను జయప్రదం చేయండి

*తల్లాడ, జూన్ 09, ప్రభాతవార్త*





బాలపేట గ్రామంలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారు, శ్రీశ్రీశ్రీ పోతురాజు, శ్రీశ్రీశ్రీ జంట నాగేంద్రుల విగ్రహమూర్తి యంత్ర ప్రతిష్ఠా మహోత్సవములు గురువారం నుండి శనివారం వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ శోభకృత్ నామ సంవత్సర జ్యేష్ఠ బహుళ సప్తమి శనివారం ఉదయం గం. 7-35 ని॥లకు శ్రవణా నక్షత్రయుక్త మిధున లగ్న పుష్కరాంశమునందు నిర్వహించే ఈ కార్యక్రమాలలో జగద్గురువు శివరామ బ్రహ్మేంద్ర స్వాముల వారి ఆశ్రమం, వామకుంట్ల పీఠాశీశ్వరులు, విశ్వతపస్వి, బ్రహ్మర్షి రామడుగు నరసింహాచార్యస్వామి, అష్టావధాని, శ్రీ విశ్వజ్యోతిర్లింగ పీఠాధిపతి, ఖమ్మం శ్రీరామనగర్ నివాసి వారి ఆశీస్సులతో వారి శిష్య ప్రశిష్యులతో వేదాగమ శాస్త్ర ప్రకారముగా త్రయాహ్నిక దీక్షా పూర్వకముగా జరుపుటకు అమ్మవారి ఆజ్ఞచే దైవజ్ఞులు సుముహూర్తం నిశ్చయించినారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలు జయప్రదం చేయాలని కోరారు.

# ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

*మహబూబాబాద్, జూన్9, ప్రభాతవార్త*



తెలంగాణ మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని మానుకోట ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు ఎండి.అహ్మద్‌ఖాన్ అన్నారు. శుక్రవారం స్థానిక విశ్రాంతి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో అమరవీరుల స్థూపం ఏర్పాటు చేసిన వారు అసలైన ఉద్యమకారులను మరిచి ఉద్యమ ద్రోహుల పేర్లు పెట్టారని ఆరోపించారు. స్టీరింగ్‌కమిటీ సభ్యులు దార్ల శివరాజ్, ఇనుగుర్తి సుధాకర్‌లు మాట్లాడుతూ.. కోట్లాడి, కేసులపాలై, లాఠీదెబ్బలు తిని జైలుకు పోయిన ఉద్యమకారులకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి 10సంవత్సరాలు కావోస్తున్నా నిజమైన ఉద్యమకారులకు ఎలాంటి అభివృద్ధి ఫలాలు అందలేదని వాపోయారు. సమస్యల పరిష్కారానికై ఈ నెల 12న కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి 16న సామూహిక నిరాహార దీక్షలు నిర్వహించి 21న ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సభను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అమరవీరుల స్థూపం తప్పుల తడకగా ఉందని నిజమైన ఉద్యమకార్ల పేర్లకు బదులుగా తెలంగాణ ద్రోహుల పేర్లను పెట్టారని ఆరోపించారు. త్వరలో అమరవీరుల స్థూపం ఏర్పాటు చేసి అమరుల కుటుంబ సభ్యులతో ఆవిష్కరణ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పుచ్చకాయల రామకృష్ణ, సిరిపురం వీరన్న, పొన్నాల యుగందర్, గుంజె హన్మంతు, ఖయ్యూమ్, కైరంకొండ రాము, రాము, అశోక్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

### - మన పిల్లల్ని ప్రభుత్వ బడిలో చేర్పించాలి

*మహబూబాబాద్ రూరల్, జూన్9, ప్రభాతవార్త*

ఈ విద్యాసంవత్సరం ప్రభుత్వం చేపడుతున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని అమనగల్ గ్రామంలో సర్పంచ్ పూజారి మంగమ్మ ఉపాధ్యాయులతో కలసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని పిల్లలకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు పాఠశాలల్లో కల్పించడం జరుగుతుందని తల్లిదండ్రులు ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని కోరారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌తోపాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారం, మధ్యాహ్న భోజనం ఇలా అనేక సౌకర్యాలు కల్పించడమే కాకుండా విద్యలో మెరుగైన ఫలితాలు సాధించడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో వేలాది రూపాయలు ఫీజు రూపంలో చెల్లించి ఇబ్బందులు పడొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో బాలాష్టి రమేష్, తండా సదానందం, కారుపోతుల యుగేందర్, ఎం.శ్రీనివాస్, ఎ.రామాచారి, పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శంగా తెలంగాణ అభివృద్ధి సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే

*ఆలేరు, జూన్ 9, ప్రభాతవార్త:*

దేశానికే ఆదర్శంగా తెలంగాణ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు నియోజకవర్గ స్థాయి సంక్షేమ సంబరాలు స్థానిక దినేష్ గార్డెన్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. రెండో విడత గొర్రెల పంపిణీ లబ్దిదారులకు పంపినీ చేశారు. ఆసరా పింఛన్లు , కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్, రైతుబంధు, కేసీఆర్ కిట్టు, దళిత బంధు, కులవృత్తులకు చేయుట, కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు లబ్దిదారులు వివరాలు నివేదికలు సమర్పించారు. అనంతరం అర్హులైన లబ్దిదారులు మాట్లాడుతూ గోలనుకొండ గ్రామవాసి వితంతు మహిళ భవాని ఆసరా పింఛన్ లబ్దిదారులు ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మాకు పెద్దన్నల వితంతు పింఛన్ ఇస్తున్నారని, గురుకుల విద్యాలయంలో విద్యను అభ్యసిస్తున్నారని కేసీఆర్ కు రుణపడి ఉంటామని చెప్పారు.

# నేరాలు-దారుణాలు

## వడదెబ్బతో వ్యక్తి మృతి

*ఇల్లెందు, ప్రభాతవార్త :*




వడదెబ్బకు గురై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఇల్లెందు పట్టణంలోని సుభాష్‌నగర్‌లో శుక్రవారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఇల్లెందు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గుర్రం రాజేష్ తండ్రి గుర్రం చిన్న వెంకటయ్య (85) ఇంట్లోనే వడదెబ్బకు గురయ్యాడు. రాత్రి నిద్రలోకి వెళ్లాక ఆయన ఉదయం లేచి చూసే సరికి లేవడం లేదు. వెంకటయ్యను కదిలించి చూసినా కదలిక లేకపోవడంతో రాత్రంతా దాహంతో ఆయాసపడ్డారని, వడదెబ్బతో మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. రాజేశ్ తండ్రి మరణ వార్త తెలియగానే ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మడత వెంకట్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రవి, డాక్టర్ రామచంద్రనాయక్, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, పలువురు నాయకులు సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంతాపం వ్యక్తం చేశారు. ఇల్లెందు ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి సరికొండ ప్రసాద్, సీనియర్ జర్నలిస్టులు అన్నారపు వెంకటేశ్వర్లు, పసుమర్తి లక్ష్మణరావు, కోశాధికారి మాటేటి మధు, ప్రెస్‌క్లబ్ సభ్యులు నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేశారు.

## ఎస్సీ బాలురు వసతిగృహం విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభం

*వైరా,జూన్09,ప్రభాతవార్త:*

వైరా ప్రభుత్వ బాలుర ప్రత్యేక వసతి గృహంలో మూడో తరగతి నుండి పదో తరగతి వరకు తెలుగు మీడియం ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని హాస్టల్ వార్డెన్ దశరథ్ తెలిపారు. పాఠశాల స్థాయి వసతిగృహంలో రోజువారి ఆహార పట్టికను ఆయన వివరించారు. సోమవారం నుండి ఆదివారం వరకు ఉదయం 6.30గంటలకు రాగిజావ, 8గంటలకు టిఫిన్ వారం రోజులు పట్టికగా గోధుమ రవ్వ కిచిడి రసం, పులిహోర, టమాటా రైస్‌జీరా, రైస్ పులిహోర ఆదివారం ఇడ్లీ సాంబార్, మధ్యాహ్నం పాఠశాలలో భోజనం, ఆదివారం బగారాతో చికెన్ కర్రీతో విద్యార్థులకు అందిస్తామని హాస్టల్ వార్డెన్ తెలిపారు. రాత్రి భోజనం వారం రోజులు అన్నం కూరగాయలతో కోడిగుడ్డ సాంబారు రైస్ మజ్జిగ అరటిపండును కూడా విద్యార్థులకు అందిస్తామని ఆయన అన్నారు. అడ్మిషన్‌ల కొరకు సంప్రదించాలని టి.దశరథ్ తెలిపారు.

## ప్రమదవశాత్తు పేలిన గ్యాస్ సిలిండర్



*వైరా,జూన్09,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ 7వ వార్డులో తెల్లం నిరంజన్‌రావు నివాసంలో స్వీట్లు తయారు చేస్తుండగా ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. సుమారు లక్ష రూపాయలు నష్టం జరిగింది. విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది చుట్టుప్రక్కల ప్రజలు మంటలు ఆర్పారు.

## తాటిచెట్టుపై నుండి పడి గీతకార్మికుడు మృతి

*బోనకల్, ప్రభాతవార్త :*





మండలంలో బంధం నాగేశ్వరరావు (60) అనే వ్యక్తి శుక్రవారం కల్లు కోసమై తాటిచెట్టుపైకి ఎత్తుతుండగా ప్రమాదవశాత్తు జారిపడి మరణించాడు. మృతునికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న కల్లుగీత కార్మిక సంఘాలు బంధం నాగేశ్వరరావు మృతదేహం వద్దకు చేరుకుని నివాళుర్పించారు. బంధం నాగేశ్వరరావు కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాల ఆదుకోవాలని కోరారు.

# పోలీసుల అదుపులో మహిళా మావోయిస్టు దళ కమాండర్

## - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ వినీత్



కొత్తగూడెం క్రైం, జూన్ 9 - ప్రభాతవార్త: చర్ల పరిధిలోని తాలిపేరు డ్యాం వదనద చర్ల పోలీసులు, 141 సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో పామేడు ఎల్‌వోఎస్ దళ కమాండర్ గొట్టా బుజ్జి అలియాస్ కమల అలియాస్ లక్ష్మిని పట్టుకోవడం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్పీ వినీత్ వెల్లడించారు. ఛత్తీస్గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా భూపాలపట్నం పోలీస్ స్టేసన్ పరిధిలోని చర్పల్లి గ్రామానికెఇ చెందిన గొట్టా బుజ్జి అలియాస్ కమల అలియాస్ లక్ష్మీ తన 15 సంవత్సరాల వయస్సు నుంచి 2008వ తేదీ సంవత్సరంలో దండకారణ్యంలోని మావోయిస్టు పార్టీ పశ్చిమ బస్తర్ డివిజన్ నేషనల్ పార్కు ఏరియా కమిటీ సెక్రటరీ అయిన మాధవి అనే మావోయిస్టు వద్ద గార్డుగా చేరింది. 2008 నుంచి 2014 వరకు నేషనల్ పార్కు ఏరియా కమిటీలో సభ్యురాలుగా పనిచేస్తూ డబల్ బ్యారెట్ తుపాకీని కలిగి ఉండేది. అనంతరం 2014 సంవత్సరంలో మావోయిస్టు పార్టీ అగ్ర నాయకత్వంలో ఆమెను పశ్చిమ బస్తర్ నుంచి సౌత్ బస్తర్ డివిజన్‌కు బదిలీ చేస్తూ పామేడ్ ఏరియా కమిటీకి అటాచ్‌మెంట్ చేశారు. అనంతరం ఏడాది తర్వాత 2015లో మావోయిస్టు పార్టీ అగ్రనేత ఆమెను పామేడ్ ఎల్‌వోఎస్ కమాండర్‌గా నియమించింది. 2015 నుంచి ఇప్పటి వరకు ఆమె ఛత్తీస్‌గడ్‌లోని పామేడ్ ఏరియా ఎల్‌వోఎస్‌గా పనిచేస్తుంది. పోలీసులను హతమార్చే ఉదేనదశంతో ఇతర మావోయిస్టు దళ సభ్యులు, మిలీషియా సభ్యులతో కలిసి తాలిపేరు డ్యాం వదనదకు వస్తుండగా ఈమెను పట్టుకోవడం జరిగింది. పోలీసులు వారిని చూసి మిగతా వారు పారిపోవడం జరిగింది. ఆమె వద్ద నుంచి 3 కేజీల సామర్థ్యం కలిగిన స్టీల్ క్యాన్, జిలిటెన్ స్టిక్స్ 5, ఎలక్ట్రిక్ డిటోనేటర్ 1, సిరంజీలు 2, బ్యాటరీలు 4, కార్డెక్స్ వైర్ 50 మీటర్లు ఉన్న రెండు బండిల్స్, ఎలక్ట్రికల్ వైర్ 30 మీటర్లు ఒక బండిల్ స్వాధీనం చేసుకున్నారు.

# సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శం తెలంగాణ

## - మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



రాయపర్తి, జూన్ 2, ప్రభాతవార్త: సంక్షేమ పథకాల అమలులో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని కిష్టాపురం విఆర్ గార్డెన్‌లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన సంక్షేమ సంబరాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్‌ఫండ్ బీసీ కులాలకు లక్ష రూపాయల చెక్కులను ఆయన పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ముఖంలో సంతోషం చూడాలన్న సంకల్పంతోనే సీఎం కేసిఆర్ రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలతో పాటు సంక్షేమ పథకాలను కూడా అమలు చేస్తూ ప్రజల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసిఆర్ నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమాలను సమంగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా మార్చింది అన్నారు. మన రాష్ట్రం నియోజకవర్గంలో అమలు అవుతున్నదని పథకాలు దేశంలో ఎక్కడా అమలు కావడం లేదన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ ఆయా పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రము ఏర్పడి పదేళ్లలోనే మన పథకాలు అభివృద్ధి వల్ల దేశానికి ఆదర్శంగా నిలిచారం సీఎం కేసిఆర్ గారి ప్రగతి సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజా జీవితాల్లో గుణాత్మక మార్పు వచ్చింది. నేడు తెలంగాణ అభివృద్ధి, సంక్షేమాల్లో ఒక మోడల్‌గా దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాజనీతిని కనబరుస్తూ పనిచేస్తే ఎలాంటి ఫలితాలు సాధించవచ్చో తెలిపేందుకు తెలంగాణ ప్రగతి ఒక కొలమానం అని తెలిపారు. నేడు తెలంగాణలో సబ్బండ వర్గాల జీవితాల్లో వెల్లివిరుస్తున్న సుఖసంతోషాలే అందుకు నిదర్శనం. మూడున్నర కోట్ల జనాభా ఉన్న రాష్ట్రంలో 44,12,882 మందికి ప్రతి నెల ఆసరా పెన్షన్లు అందిస్తున్నామన్నారు. ఆడపిల్ల పెండ్లి కోసం ఆర్థిక భారంతో కుంగిపోయే నిరుపేద కుటుంబాలను పెండ్లి ఖర్చుల అవస్థలనుంచి గట్టెక్కించడానికి రాష్ట్రంలోని ప్రతీ పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం చేయాలని సీఎం కేసిఆర్ నిర్ణయించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ వర్గాలకు కళ్యాణలక్ష్మి పథకాన్ని మైనార్టీలకు షాదీముబారక్ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నది. ఆడబిడ్డ పెండిన ఖర్చులకుగాను, రూ. 100116 ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అడీషనల్ కలెక్టర్ శ్రీవాత్సవకోట, డిఆర్‌డిఓ పీడీ సంపత్‌రావు, ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నరసింహనాయక్, జిల్లా నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుట్టు నరసింహచార్యులు, పిఎసిఎస్ చైర్మన్ కుందురు రామచంద్రారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస ధు, ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, ఎండి. నయిం సర్పంచ్‌లు, గారె నర్సయ్య, సూదుల దేవేందర్, కుక్కల భాస్కర్, చెడుపాక కుమార్, కోదాటి దయాకర్, నలమాశ సారయ్య, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఐత రాంచందర్, ఎంపిటిసిలు భూక్య క్రాంతి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి




పర్వతగిరి, జూన్ 9, ప్రభాతవార్త: విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉన్నతులుగా తీర్చిదిద్దాలని ఎంఇవో సత్యనారాయణ అన్నారు. శుక్రవారం గోపనపల్లి గ్రామంలో జరుగుతున్న మన ఊరు మన బడి అభివృద్ధి పనులను సమీక్షించారు. గ్రామంలో విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లిన ఎంఇవో గ్రామస్తులను ఉద్దేశించి మన ఊరు మన బడి కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్న మౌలిక వనరుల అభివృద్ధి మధ్యాహ్న భోజనం, ఉచిత యూనిఫామ్, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటు పుస్తకాలు, వర్క్ బుక్స్, స్కాలర్‌షిప్స్, డిజిటల్ తరగుతులు మొదలైన పథకాలను వినియోగించుకోవాలంటే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోనే అడ్మీషన్ పొందాలని అన్నారు. గోపనపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగమూర్తి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూర్ణచందర్, గ్రామ సర్పంచ్ పంజా మహేష్, ఎంపిటిసి సూర రమేష్, అనంతారం గ్రామ సర్పంచ్ తౌటు దేవేందర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, వాసవి, అబ్దుల్ గఫర్, కుమారస్వామి, ఫరీద్, శ్రీధర్, సదానందం, ప్రణయ్‌కుమార్, దామోదర్, కరుణాకర్, శ్వేత, అంగన్వాడీ టీచర్లు ఉపేంద్ర సరిత, ఎస్ఎంసీ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవడంలో పాలక ప్రభుత్వాలు విఫలం -ఏఐకేఎంఎస్




ఆళ్లపల్లి ప్రభాతవార్త: మండల కేంద్రంలో కల్తీ విత్తనాలు ఎరువులు పురుగుముందుల రాకుండా ప్రభుత్వం తగు జాగ్రత్త తీసుకోవాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవునూరి మధు అన్నారు. శుక్రవారం మర్కోడు గ్రామంలో నకిలీ విత్తనాల ఎరువుల పరుగుమందులపై డప్పుసప్పులతో నృత్యాలతో నినాదాలు చేస్తూ ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు బత్తిని సత్యం ఆధ్వర్యంలో మర్కోడు కార్యాలయంలో మండల జనరల్ కౌన్సిల్




ఏర్పాటు చేసి వారితో పాటుగా గుండాల ఎంపీపీ ముక్తి సత్మయం, రైతుకుల సంఘం రాష్ట్ర నాయకులు తుపాకుల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రైతు దేశానికి వెన్నుముక్క చెప్పి పాలక ప్రభుత్వాలు రైతు పండించే పంటలకు సరైన సమయంలో సబ్సిడి ద్వారా విత్తనాలు, ఎరువుల, పరుగు, మందులు అందించడంలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అఖిల భారత రైతుకుల సంఘం మండల కమిటీ 21 మందితో ఎన్నుకున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత సంఘం రైతు కూలీ మండల కార్యదర్శి కొమరం సత్యం, జిల్లా అధ్యక్షులు బట్టు సురేష్, మండల కార్యదర్శి నరేష్, అరుణోదయ కళాకారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

రాయపర్తి, జూన్ 2, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్తులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రావుల భాస్కరర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించి ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అత్యధునికి సాంకేతిక వసతులు కల్పిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం స్కాలర్‌షిప్స్, మండల కేంద్రానికి దూరంగా ఉన్న ఆవాస ప్రాంత విద్యార్థులకు ప్రభుత్వ రవాణా చార్జీలు సైతం చెల్లిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం కూడా ఉందని శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో విద్యాబోధన నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమం యాదవనగర్‌లోని తల్లిదండ్రులతో ప్రైవేటు పాఠశాలలు వద్ద ప్రభుత్వ పాఠశాలలు మద్దు అని ప్రచారం సాగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గాదె ప్రవీణ్‌రెడ్డి, శివపురం వీరభద్రశర్మ, కడగాయు రోహిణి తదితర విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# జిల్లాలో 'ఆసరా'కోసం రూ.40 కోట్లు

-2వేలమంది లబ్దిదారులకు ఇంటిస్థలపట్టాల పంపిణీ -దేశంలోనే ప్రజాసంక్షేమరాష్ట్రం తెలంగాణ -9ఏళ్ళలో అన్నిరంగాల్లో రాష్ట్రం అభివృద్ధి

## ,లింగాల,కొండబాల



మధిర,జూన్9(ప్రభాతవార్త)

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న సంక్షేమపథకాలలో బాగంగా ప్రతినెల 'ఆసరా' పింఛన్ల కోసం ప్రభుత్వం రూ.40కోట్లను కేటాయిస్తున్నదని జిల్లా కలెక్టర్ విపి.గౌతమ్ అన్నారు. రాష్ట్రఅవతరణ దశాబ్దివేడుకల్లో బాగంగా శుక్రవారం మధిర నియోజకవర్గ పరిధిలో పట్టణంలోని రెడ్డిగార్డెన్స్ లో నిర్వహించిన సంక్షేమదినోత్సవానికి జిల్లాకలెక్టర్‌తో పాటు జిల్లాపరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్, సీడ్స్ కా.ఛైర్మన్ కొండబాలకోటేశ్వరరావు హాజరయ్యారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో బాగంగా ఇటీవలి రాష్ట్రఅవతరణ ఉత్సవాల సందర్భంగా ప్రవేశపెట్టిన మూడుకొత్తపథకాలైన అర్హులైన లబ్దిదారులకు ఇండ్లస్థలాల పంపిణీలో బాగంగా నియోజకవర్గ పరిధిలో అర్హులైన లబ్దిదారులు 2వేలమందికి ఇండ్లస్థలాల పట్టాలపంపిణీని, చేతివృత్తుల వారికి రూ.1లక్ష ఆర్థికతోడ్పాటులో బాగంగా ఎంపికచేసిన చిన్నబీరవెల్లికి గ్రామానికి చెందిన పొన్నవెల్లిఅప్పారావుకు చెక్కును అందచేసి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే యాదవులు,కురుమలకు గొర్రెలయూనిట్ల పంపిణీని రాష్ట్రవ్యాప్తంగా సిఎం కెసిఆర్ మంచిర్యాలలో జరిగే సభలో ప్రారంభించనున్న నేపథ్యంలో, అర్హులైన లబ్దిదారుల ఎంపిక అనంతరం ఈపథకాన్ని అమలుచేయనున్నారు. అనంతరం జరిగినసభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో కళ్యాణలక్ష్మి,షాదీముబారక్‌ల కింద 9వేల కుటుంబాలు లబ్దిపొందాయన్నారు. అర్హులైన లబ్దిదారులందరికి ఆసరా ఫించన్లను అందచేయడం జరుగుతున్నదన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమపథకం అర్హులైన వారికి అందేందుకు కృషిచేస్తున్నామన్నారు.

***దేశంలోనే ప్రజాసంక్షేమరాష్ట్రం తెలంగాణ-లింగాల :***

ప్రజలకు సంక్షేమపథకాలను అమలుచేయడంలో తెలంగాణ దేశంలోనే అగ్రబాగాన నిలిచిందని జడ్పీఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ అన్నారు. పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి,షాదీముబారక్‌తో అండగా నిలిచామన్నారు. కేవలం మధిర నియోజకవర్గంలోనే 40వేలమందికి ఆసరా ఫించన్లు ఇస్తున్నామన్నారు. ఒంటరిమహిళలకు, బోదకాలువ్యాధిగ్రస్తులకు ఫించన్లను అందిస్తున్న ప్రభుత్వం కెసిఆర్‌దేనన్నారు. దళితబంధును అమలుచేసి దళిత కుటుంబాల్లో వెలుగులు నింపామన్నారు. తెలంగాణ రాష్ట్రం సిఎం కెసిఆర్ నాయకత్వంలో గడిచిన 9ఏళ్ళకాలంలో అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించిందని సీడ్స్ కా.ఛైర్మన్ కొండబాలకోటేశ్వరరావు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మధిర మున్సిపల్‌ఛైర్‌పర్సన్ మొండితోకలత,ఎంపిపి లలిత, ఆత్మఛైర్మన్ గుర్రంరామారావుతో పాటు పలువురు అధికారులు,ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్‌లు హాజరయ్యారు.

## పంట నష్ట బాధితులకు పరిహారం ఇచ్చేదెప్పుడు

బోనకల్ ప్రభాతవార్త:

సీఎం కేసీఆర్ మార్చి 23వ తేదీన మండల పర్యటనకు వచ్చి దెబ్బతిన్న పంటలను పరిశీలించి అదే రోజు పంట నష్ట పరిహారం కింద ఎకరాంకు రూ.10వేలు అందిస్తామని దానికి సంబంధించి జిఓని కూడా విడుదల చేస్తున్నట్లు ఊకదంపుడు మాటలు చెప్పి సుమారు నేటికీ 79 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు ఏ ఒక్క రైతు ఖాతాలో పైసా జమ అయినట్లు ఎక్కడ కూడా కనిపించలేదని, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. గంటలోనే పరిహారం అందిస్తామని చెప్పి ఇప్పటివరకు కేసీఆర్ ప్రకటించిన పరిహారం అందకపోవడంతో మండల రైతాంగం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రైతులని తప్పకుండా ఆదుకుంటామని చెప్పి వెళ్లి ఇప్పటివరకు ఎందుకు అదించలేదో ఈ జిల్లా మంత్రి, జిల్లా చైర్మన్ ఎందుకు తమ అధినేత కేసీఆర్‌ని అడగడం లేదో రైతులకు సమాధానం చెప్పాలని కోరారు. ఎప్పటికప్పుడు రైతులను నిండా ముంచేస్తూ అసత్యపు హామీలు మోసపూరిత ప్రకటనలు చేస్తూ పబ్బం గడుపుతున్నారే తప్ప రైతును ఈ తెలంగాణ ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకున్న దాఖలాలు ఎక్కడా లేవని ఆయన ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. దశాబ్ద ఉత్సవాల పేరిట ప్రజాధనం వృథా చేసే కన్నా రైతులకు నష్టపరిహారం అందిస్తే బాగుండేదని ఆయన అభిప్రాయడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా మంత్రి, జిల్లా చైర్మన్ తక్షణమే స్పందించి ప్రకటించిన పంట నష్టపరిహారాన్ని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# నీటి సంఘాల ఎన్నికలో రసాభసా

**ఎంతకు తేలని సమస్య పోలీసుల రంగప్రవేశం**

**సమస్య తేలేవరకు రైస్ మిల్లుకు తాళం వేసిన పోలీసులు**

పెన్‌పహాడ్, జూన్ 9, ప్రభాతవార్త:

మండల పరిధిలోని అనంతారం, పొట్లపహాడ్, పెన్‌పహాడ్, గ్రామాలకు చెందిన రైతుల ఎల్24 లిఫ్ట్ ఇరిగేషన్ నీటి సంఘాల ఎన్నికలు రసభసగా మారాయి లిఫ్ట్ చైర్మన్ ఎన్నికల కోసం శుక్రవారం స్తానిక సర్పంచ్, మాజీ





లిఫ్ట్ చైర్మన్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయగా అనంతరం గ్రామానికి చెందిన రైతులు రెండు వర్గాలుగా ఏర్పడి నీటి సంఘం చైర్మన్ ఎన్నిక జరగాలంటే ముందు వెంకటేశ్వర సొసైటీ రైస్ మిల్ నిర్వహణలో జరుగుతున్న అవకతవకలు తెల్పాలని రెండు వర్గాలుగా ఏర్పడిన రైతులు వాగ్విదానికి దిగి ఒకదశలో ఇరువర్గాలు తోపులాటకు దిగారు ఎంతకు సమస్య తెలకపోవడంతో స్థానిక ఎస్ఐలు వెంకట్‌రత్నం, జానకిరాములు, సిబ్బందితో విచ్చేసి రైతులను వారిచే ప్రయత్నం చేసిన్నప్పటికీ వారు వినకపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ అధికారిగా చివ్వెంల ఎస్ఐ పి. విష్ణు రంగ ప్రవేశం చేసి స్తానిక సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మామిడి వెంకటయ్య, మామిడి పరందాములు రైతులతో మాట్లాడి సొసైటీ రైస్ మిల్ సమస్య పరిష్కారం జరిగే వరకు మిల్లుకు తాళం వేసి తోపులాటకు పాల్పడిన ఇరువర్గాల వారిని సొసైటీ ఆవరణం నుండి బయటి వెళ్లాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో సమస్య పరిష్కరించుకోవాలని తెలిపారు. దీంతో నీటి సంఘాల ఎన్నికలు ఆగిపోయాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మామిడి అంజయ్య, మామిడి వెంకటయ్య, మామిడి పరందాములు, చిట్టెపు నారాయణరెడ్డి, పొదిల నాగార్జున, దంతాల వెంకటేశ్వర్లు, శ్రీరాములు, మామిడి శ్రీనివాస్, జానిమియా, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## మడుపల్లిలో పర్యటించిన కలెక్టర్

మధిరటౌన్.జూన్9(ప్రభాతవార్త)



కలెక్టర్ విపిగౌతమ్ మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో శుక్రవారం పర్యటించారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో బాగంగా మధిరలో నిర్వహించిన సంక్షేమదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న పేదవర్గాలకు ఇండ్లస్థలాల పంపిణీకి మడుపల్లిగ్రామంలో ఎంపిక చేసిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామంలో కొనసాగుతున్న బస్తీదవాఖనాను ఆకస్మికంగా తనిఖీ చేసారు. దవాఖానాలో ఉన్న రికార్డులను, మందులను, రోజువారి ఓపి రికార్డులను పరిశీలించి అక్కడ ఉన్న మిడ్‌లెవల్ హెల్త్‌ప్రొవైడర్ భార్గవిని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. దవాఖానా నిర్వహణపై పలు సూచనలు చేసారు.

## ఇల్లూరులో గొర్రెలయూనిట్ల పంపిణీ



మధిరటౌన్,జూన్9(ప్రభాతవార్త)

రెండవ విడత గొర్రెల పంపిణీలో బాగంగా మండల పరిధిలోని ఇల్లూరు గ్రామానికి చెందిన లబ్దిదారులకు మంజూరైన 6యూనిట్లను శుక్రవారం జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్, మాజీ ఎఎంసిఛైర్మన్ చిత్తారునాగేశ్వరరావుతో కలిసి ఎంపిడివో ఎస్‌కె.సిలార్ లతో కలిసి అందచేసారు. పశుసంవర్ధకశాఖకు చెందిన యంత్రాంగం,స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



ఆలేరు, జూన్ 9, ప్రభాతవార్త:

ఆలేరు పట్టణ కేంద్రంలో బీజేపీ పార్టీ ఓబిసి జిల్లా కార్యదర్శి తునికి దశరథ ఆధ్వర్యంలో దళితులకు 10 లక్షలు అని మోసం చేసి బీసీలకు 1 లక్ష రూపాయలు అని తక్కువ చేయడం బీసీలకు ప్రాధాన్యం లేకుండా పథకాన్ని ప్రవేశపెట్టి ఓట్లు గుంజాలని చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి బీసీలందరూ ఏకమై తగిన గుణపాటం చెప్పాలని స్థానిక బస్టాండ్ ఆవరణ వద్ద కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యులు కమిటీకారి కృష్ణ, అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బదుగు జహంగీర్, పట్టణ ప్రధాన కార్యదర్శి కటకం రాజు, జిల్లా నాయకులు తోట మల్లయ్య, పట్టణ ఉపాధ్యక్షులు ఎలగందుల రమేష్, చిక్క శ్రవణ్, కార్యదర్శి అయిలి సందీప్, నాయకులు కృష్ణ, ప్రశాంత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలు

కురవి, జూన్9, ప్రభాతవార్త

గత ఐదు రోజుల నుండి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న కురవి బొడ్రాయి పునప్రతిష్టాపన ఉత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. బొడ్రాయి సందర్భంగా కురవి మండలకేంద్రం మొత్తం పండుగ వాతావరణం నెలకొంది. బొడ్రాయి ఊరేగింపు, ఆడబిడ్డలు నీళ్ల పోయడం, పాత బొడ్రాయి వెలికితీయడం, నూతన బొడ్రాయి ప్రతిష్టాపన తదితర కార్యక్రమాలతో బొడ్రాయి పండుగ సంపూర్ణంగా ముగిసింది.




# గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వనమా

చుంచుపల్లి, జూన్ 9 - ప్రభాతవార్త: కొత్తగూడెం నియోజకవర్గంలో గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ప్రారంభించారు. శుక్రవారం మండలంలోని ఎన్‌కేనగర్‌లో ఉన్న కమ్మవారి కల్యాణ మంటపంలో గొల్ల ,కురుమలకు వీటిని అందించారు. గొల్లకురుమల ఆర్థిక అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని ప్రారంభించారని అన్నారు. రెండో విడతలో అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీలు బదావత్ శాంతి, భుక్యా సోనా, ఏఎంసీ చైర్మన్ రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య తదితరులు మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, పాల్గొన్నారు.




## బస్టాండ్‌లో విలేజ్ ఆఫీసర్ కార్యక్రమాన్ని ప్రారంభించిన వనమా

కొత్తగూడెం టౌన్, జూన్ 9 - ప్రభాతవార్త: కొత్తగూడెం బస్టాండ్‌లో విలేజ్ ఆఫీసర్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ప్రారంభించారు. వినూత్న కార్యక్రమాలు చేపడుతూ టీఎస్ఆర్టీసీని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని అన్నారు. ఆర్టీసీ అభివృద్ధి కోసం, కార్మికులు నిరంతరం కృషి చేస్తున్నారని, కార్మికుల సంక్షేమం కోసం సీఎం ఎంతో తోడ్పాటు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు, ఎస్‌టీఐ సంజన రాణి, ఎంసీ జీఎన్ రెడ్డి, టీఐ3 నాగేశ్వరరావు, నాయకులు వెంకట్, రజాక్, రాజుగౌడ్, కుమార్, తొగరు రాజ.శేఖర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ మోసానికి ఇద్దరు బలి

**-రూ.50వేలు మాయం**

ములకలపల్లి, జూన్ 9 ప్రభాతవార్త : నిత్యం ఆన్‌లైన్ మోసాలపై సోషల్ మీడియా వేదికగా అమాయకులను టార్గెట్‌గా చేసుకుని మోసగాళ్ల రకరకాల పేరుతో మోసాలకు తెగబడుతున్నారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మోసానికి గురయ్యారు. లింగంపల్లి మధు, శ్యామంతుల లక్ష్మి ఇద్దరు బంధువులు. ముందు లక్ష్మి ఫోన్‌కు అపరిచిత వ్యక్తి ఫోన్ చేసి మీ కుటుంబ నియంత్రణ కోసం ప్రభుత్వం డబ్బులు కేటాయించింది. మీ అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేస్తామని చెప్పాడు. అకౌంట్ నెంబర్ కానీ, ఫోన్ పే కానీ చెప్పమని అడిగాడు. ఈ క్రమంలో లక్ష్మి తన నెంబర్‌కు ఫోన్‌పే ఉందని చెప్పింది. వెంటనే ఫోన్‌కి మెస్సేజ్ లింక్ వచ్చింది. అది ఓపెన్ చేస్తే డబ్బులు జమ అవుతాయని చెప్పాడు. లక్ష్మీ రెండు సార్లు ఓపెన్ చేసింది. డబ్బులు జమకాలేదని చెప్పడంతో ఇంకా వేరే ఎవరిదైనా నంబర్ ఇవ్వమని అడిగాడు. వెంటనే లక్ష్మి తనకు తన మేనమామ మధుకి కాల్ కలిపి వారిని మాట్లాడాలని చెప్పింది. ఈ క్రమంలో మోసగాడు లక్ష్మి ఫోన్ హోల్డ్‌లో ఉంచి మీ కోడలికి హెల్త్ ఇన్సూరెన్స్ పెండింగ్‌లో ఉంది. అని చెప్పి లింక్ పంపిస్తామని ఓపెన్ చేస్తే పని అవుతుందని చెప్పారు. వెంటనే మధు ఆ లింక్ ఓపెన్ చేశాడు. క్షణాల్లో మధు అకౌంట్‌లో ఉన్న రూ.30వేలు, లక్ష్మి అకౌంట్‌లో ఉన్న రూ.20వేలు మాయం అయ్యాయి. ఇంకేముంది మోసపోయామని గ్రహించిన బాధితులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## సీపీఐ ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయండి

కొత్తగూడెం టౌన్, జూన్ 9 - ప్రభాతవార్త: ఆదివారం ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో జరిగే సీపీఐ ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ సలహాదారు దమ్మాలపాటి శేషయ్య కోరారు. జీకేవోసీ, పీవీకే 5 గనుల్లో కార్మికులను కలిసి ప్రచారం చేశారు. వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సింగరేణి కార్మికుల డిమాండ్లు అనగా సొంతింటి పథకం, కార్మికులు నివసిస్తున్న క్వార్టర్లను వారికే సొంతం చేయాలని, లేదా 250 చదరపు గజాల ఇండ్ల స్థలాలను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి, గట్టయ్య, నాగేశ్వర్‌రావు, కుమారకృష్ణ, గుమ్మడి వీరయ్య, బండారు మల్లయ్య పాల్గొన్నారు.




## జామాయిల్ మొక్కల పెంపకానికి బీపీఎల్ కంపెనీ ప్రోత్సాహం

ములకలపల్లి, జూన్ 9 ప్రభాతవార్త : 




భద్రాచలం పేపర్‌బోర్డ్ రైతులకు జామాయిల్ మొక్కల పెంపకం కోసం ఉచితంగా ఇస్తున్నట్లు ప్లాంటింగ్ ప్రాంతీయ మేనేజర్ జితేందర్‌కుమార్ అన్నారు. శుక్రవారం తిమ్మంపేటలో జరిగిన జామాయిల్ రైతుల అవగాహన సదస్సులో ఆయన రైతులకు జామాయిల్ పెంపకంపై అవగాహన కల్పించారు. ఇప్పటివరకు రైతులు జామాయిల్ మొక్కలు కొనుగోలు చేసి సొంత ఖర్చులతో సాగుచేశారని, ప్రస్తుతం బీపీఎల్ కంపెనీ ఈ ఏడాది నుంచి రైతులకు ఉచితంగా మొక్కలు అందిస్తుందని తెలిపారు. అంతేకాకుండా ప్రోత్సాహకంగా ఎకరానికి రూ.4500 రైతులకు అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సత్యంపేట క్వారీలో అక్రమ మట్టిరవాణా

**-ఏడు ట్రాక్టర్లు, ఒక 110 మిషన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు**

ములకలపల్లి, జూన్ 9 ప్రభాతవార్త :



మండల పరిధిలోని సత్యంపేట శివారులో ఏర్పాటైన క్వారీలో అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న 110 మిషన్, ఏడు ట్రాక్టర్లను ములకలపల్లి పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. అటవీ ప్రాంతంలో క్వారీలో అక్రమంగా మట్టి రవాణా సాగిస్తున్న కొందరిపై పోలీసులకు సమాచారం అందడంతో ఎస్సై సాయికిషోర్‌రెడ్డి సిబ్బందితో కలిసి వెళ్లి ఒక జేసీబీతో పాటు ఏడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు.



## సింగరేణి కార్మికులకు సీఎం తీపి కబురు

కొత్తగూడెం, జూన్ 9 - ప్రభాతవార్త: సింగరేణి కార్మికులకు సీఎం కేసీఆర్ తీపి కబురు చెప్పారు. శుక్రవారం మంచిర్యాలలో జరిగిన ప్రగతి నివేదన సభలో ఆయన లాభాల వాటాను ప్రకటించారు. 2022 - 23 సంవత్సరంలో సింగరేణి సాధించిన లాభాలు రూ.2184 కోట్లు కాగా అందులో కార్మికుల వాటా రూ.700 కోట్లుగా ప్రకటించారు. దీంతో టీబీజీకేఎస్ నాయకులు, కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు.

## బస్ సేవల మెరుగు కోసం విలేజ్ బస్ ఆఫీసర్ల నియామకం

భూపాలపల్లి, జూన్09, ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల్లో బస్ సర్వీసులను మరింత మెరుగైన సేవలను అందించటం కోసం గ్రామాల్లో విలేజ్ బస్ ఆఫీసర్లను నియమించటం జరిగిందని భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి వెల్లడించారు. బస్ డిపోలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపికైన విలేజ్ బస్ ఆఫీసర్లకు డ్రెస్ కోడ్‌ను భూపాలపల్లి సీఐ రాంనర్సింహారెడ్డితో కలసి డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బస్ సర్వీస్ సేవలను మరింత పెంచటం కోసంతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలను అందించటం కోసం సలహాలు, సూచనలు అందించాలని సూచించారు. బస్ సర్వీస్ పనితీరుతో పాటు ఆర్టీసి యాజమాన్యం అందజేస్తున్న రాయితీలను ప్రజలకు అవగాహన కల్పించటం కోసం ఈ కార్యక్రమం దోహద పడుతుందని అన్నారు. ఆర్టీసి యాజమాన్యం తలపెట్టిన ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు.

## సింగరేణి ఆధ్వర్యంలో వోల్వో డ్రైవింగ్‌లో ఉచిత శిక్షణ

భూపాలపల్లి, జూన్09, ప్రభాతవార్త: భూపాలపల్లి సింగరేణి ఆధ్వర్యంలో ఉచితంగా వోల్వో డంపర్ ఆపరేటర్‌కు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఓపెన్‌కాస్టు ఓబిలో వోల్వో డంపర్ ఆపరేటర్‌గా పనిచేయుటకు నిరుద్యోగులైన యువకులకు ఉచితంగా శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. సింగరేణి కార్మికుల పిల్లలు, పదవి విరమణ పొందిన వారి పిల్లలు వోల్వో ట్రైనింగ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 18 నుండి 35 ఏళ్లలోపు కలిగి, పదవ తరగతి చదివి, హెవి గూడ్స్ వెహికిల్స్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి మూడు సంవత్సరాల అనుభవం కలిగిన వారు ఈనెల 15లోపు ఎంవిటీసీలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## ఈనెల 10న ఉచిత ఆధార్ శిబిరం

భూపాలపల్లిరూరల్, జూన్09, ప్రభాతవార్త: గణపురం మండలంలోని బుద్దారం గ్రామ పంచాయతీలో ఈనెల 10న ప్రత్యేక ఆధార్ శిబిరంను నిర్వహించటం జరుగుతుందని భూపాలపల్లి పోస్టల్ సబ్ డివిజన్ ఇన్స్‌పెక్టర్ భూక్య విజయ్ తెలిపారు. ఈ ప్రత్యేక ఆధార్ శిబిరంలో కొత్త ఆధార్ నమోదు, 5 నుండి 15 ఏళ్ల దాటిన పిల్లల బయోమెట్రిక్ అప్‌డేట్, ఆధార్‌కు మొబైల్ లింక్, చిరునామా మార్పు, ఫోటో మార్పిడి, బయోమెట్రిక్ అప్‌డేట్ మరియు ఆధార్ తీసుకోని పది సంవత్సరాలు దాటిన వారు తప్పనిసరిగా తమ ప్రస్తుత చిరునామాను అప్డేట్ చేసుకోవాలని సూచించారు.

## టీయుడబ్ల్యూజే(ఐజేయు) ద్వితీయ మహాసభలు

భూపాలపల్లి, జూన్09, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఐజేయు) జయశంకర్ భూపాలపల్లి జిల్లా ద్వితీయ మహాసభలు ఈనెల 11న భూపాలపల్లి పట్టణంలో నిర్వహించటం జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు సామంతుల శ్యాం శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# మాయమాటలు చెప్పడంలో కేసీఆర్ దిట్ట

**- సంక్షేమ పథకాల పేరుతో మభ్యపెడుతున్న కేసీఆర్**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం టౌన్, జూన్ 9 - ప్రభాతవార్త:*



ఎన్నికల సమయంలో ప్రజాకర్షక పథకాలను ప్రవేశపెట్టి అధికారంలోకి వచ్చాక వాటిని తొక్కి పెట్టడంలో సీఎం కేసీఆర్ దిట్ట అని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. తెలంగాణలో సంక్షేమ సంబురం పేరుతో జరుగుతున్న నాటకాలను ఎండగడుతూ శుక్రవారం ఆయన బీఎస్పీ మహిళా కార్యకర్తలతో సమీక్షించారు. 2018వ సంవత్సరం ముందు కేసీఆర్ కిట్టు పేరుతో ఒక పథకాన్ని ప్రవేశపెట్టారని ఆడపిల్ల పుడితే రూ.13 వేలు, అబ్బాయి పుడితే రూ.12 వేలు నగదు ఇస్తామని ప్రకటించారని, జిల్లాలో కొన్ని వేల మందికి ఈ పథకం తాలుకూ డబ్బులు రావాలని ఎంతో మంది చంటిపిల్లల తల్లులు కేసీఆర్ మాటలు నమ్మి మోసపోయారని అన్నారు. అదే విధంగా తెలంగాణ వ్యాప్తంగా కేసీఆర్ కిట్లు కొన్ని లక్షల మందికి ఇవ్వాల్సి ఉందని, ఇక ఇసానతరనే ఆశ కూడా వారిలో సన్నగిల్లిందని అన్నారు. ఇదిలా ఉంటే మళ్లీ కొత్తగా న్యూట్రిషన్ కిట్లు అందజేస్తామని కొతనత నాటకానికి తెరలేపారని, ఇది కూడా రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆడుతున్న నాటకం తప్ప మరొకటి కాదు అని అన్నారు. సంక్షేమ సంబురాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని ప్రగల్బాలు పలికిన ప్రభుత్వం తొలుత అంబేద్కర్ భవన్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుననట్లు ప్రకటించిందని, ఆహ్వాన పత్రికలను కూడా ముద్రించి పంపిణీ చేశారని, ప్రజలందరూ అంబేద్కర్ భవన్‌కు విచ్చేశారని, తీరా చూస్తే ఉన్న పళంగా కమ్మ సేవా సత్రానికి మార్చారని అన్నారు. కేసీఆర్ సీఎం అయిన ఈ తొమ్మిదేళ్ల కాలంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలకు బడ్జెట్‌లో ఎన్ని కోట్ల నిధులు మంజూరు చేశారో... ఎంత ఖర్చు పెట్టారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రెండు పర్యాయాలు ఇదే విధంగా తెలంగాణ సమాజాన్ని మోసం చేశాడని, మూడోసారి కూడా ఈ విధంగా మోసం చేయడానికి చూస్తున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో షేక్ కరిష్మా, ఇస్లావత్ కల్యాణి, బానోత్ భూమిక, సందేల నిర్మల పాల్గొన్నారు.




## శిక్షణ పొందిన చిన్నారులకు టీషర్ట్స్ పంపిణీ

*కొత్తగూడెం, జూన్ 9 - ప్రభాతవార్త:*



గత నెల రోజులుగా వర్క్‌పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, మాజీ సింగరేణి ఉద్యోగుల పిల్లలకు పరిసర ప్రభావిత ప్రాంత పిల్లలకు స్థానిక ప్రొఫెసర్ జయశంకర్ మైదానంలో నిర్వహించబడుతున్న ఉచిత వేసవి శిక్షణా శిబిరాన్ని ఏరియా అడిషనల్ జీఎం సామ్యూల్ సుధాకర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పాల్గొని శిక్షణ పొందిన వారికి టీషర్ట్స్ అందించారు. శిక్షణ శిబిరంలో పాల్గొని శిక్ష ణ పొందిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అజయ్‌కుమార్, రాజశేఖర్, వినయ్, రాజు, భరత్, పి.శ్రీనివాస్, శిక్షకులు పాల్గొన్నారు.

## జేవీఆర్‌వోసీ కార్మికుల సమస్యలపై సమీక్షించిన టీబీజీకేఎస్ నాయకులు

*కొత్తగూడెం, జూన్ 9 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా జేవీఆర్‌వోసీకి టీబీజీకేఎస్ కార్మిక సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు ఎండఈ రజాక్ వచ్చారు. జేవీఆర్‌వోసీ పీవో వెంకటాచారితో జేవీఆర్‌వోసీ ఉద్యోగుల పీవీ నరసింహారావు కాలనీ సమస్యలైన రోడ్లు డ్రైనేజీలు ఎస్‌టీపీ మొదలగు వాటిపై సుధీర్ఘంగా చరినచంచారు. జీకేవోసీ నుంచి వచ్చిన ఉద్యోగులకు ష్లేడేలు పెంచాలని ఈపీసీసీఎస్‌పీలో రెస్ట్ షెల్టర్ ఏర్పాటు చేయాలని క్యాంటీన్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. వీటిపై పీవో వెంకటాచారీ సానుకూలంగా స్పందించి వీలైన త్వరగా పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేట్ టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ సోమిరెడ్డి, జేవీఆర్‌వోసీ ఇంచార్జి పిట్ కార్యదర్శులు ఉపేంద్రాచారీ, క్రాంతి కుమార్, రమేష్‌బాబు, బ్రాంచి అసిస్టెంట్ కార్యదర్శి మాధవరెడ్డి, కిస్టారం పిట్ సెక్రటరీ మురళి, మోరె రమేష్, జేవీ మోహన్, జేవీఆర్‌వోసీ నుంచి కూన వెంకటేశ్వర్లు, యూసుఫ్, రఫీ, భరత్ శ్రీనివాస్, గుమ్మడి అమ్రోస్, కోటి, సందీప్, నరేందర్, రత్నాకర్ బాబు, ఏవీ రావు, మజీద్, చంద్రశేఖర్, కంచ శ్రీనివాస్, దయాకర్, శ్రీనివాస్ చారీ, వస్తాది రామచంద్ర, కేవీ రావు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## మండల బీఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడిగా ఇక్బాల్

*లక్ష్మీదేవిపల్లి, జూన్ 9 - ప్రభాతవార్త:*



లక్ష్మీదేవిపల్లి మండలం మైనార్టీ విభాగం అధ్యక్షుడిగా ఎండీ ఇక్బాల్‌ను నియమించినట్లు మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఇక్బాల్‌కు నియామక పత్రాన్ని అందించారు. మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ఇక్బాల్ పార్టీ కోసం చేస్తున్న కృషిని గుర్తించి ఆయనకు ఈ పదవిని అప్పగించారు.

## సీఈఆర్ క్లబ్ సభ్యులకు గిఫ్టులు పంపిణీ

*కొత్తగూడెం, జూన్ 9 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్ సీఈఆర్ క్లబ్‌లో సభ్యత్వం కలిగి ఉండి సత్తుపల్లి జేవీఆర్ వోసీకి బదిలీ అయిన క్లబ్ మెంబర్లకు సంబంధించిన గిఫ్టులను టీబీజీకేఎస్ కార్పోరేట్ ఉపాధ్యక్షుడు ముప్పాని సోమిరెడ్డి అందించారు. శుక్రవారం జేవీఆర్‌వోసీలో కార్మికులను కలుసుకున్నారు. వారికి ఈ గిఫ్టులను అందించారు. ఈ కార్యకమ్రంలో ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, జేబీ మోహన్, రామలక్ష్మణ్‌రెడినడ, మోరె రమేష్, రమేష్, తీగల క్రాంతికుమార్, ఉపేంద్రాచారీ, యూసఫ్, లక్ష్మీనర్సమ్మ, సామంతుల శంకర్, ఎస్‌డీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్ అత్తగారి సంతాపసభలో పాల్గొన్న కమిషనర్

*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 9 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి కాపు సీతాలక్ష్మి అత్తగారైన హైమావతి అనారోగ్యంతో ఈ నెల 5వ తేదీన మరణించారు. గత ఐదవ రోజులో భాగంగా వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన సంతాప సభలో మున్సిపల్ కమిషనర్ రఘు పాల్గొని చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి - కాపుకృష్ణ దంపతులు, వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, వారి తల్లి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సత్యనారాయణ, ఏఈ రాము, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ ప్రభాకర్, డీఎంసీ రాజేష్, ఆర్ఐ చంద్రయ్య, బిల్ కలెక్టర్ రామయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్ చౌహాన్, మున్సిపల్ జవాన్లు నవీన్, రవి, లక్ష్మణ్, రామారావు, నరేష్, శ్రీహరి పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ సమస్యపై వినతి

*చంద్రుగొండ, జూన్ 9 - ప్రభాతవార్త:*

చంద్రుగొండ ప్రభుత్వ కార్యాలయాల్లో వెలుతురు సరే.. సెంట్రల్ లైటింగ్ వెలుతురు సమస్యపై సీపీఎం చంద్రుగొండ మండల కమిటీ సభ్యుడు పెదినదని వేణు మాట్లాడుతూ... గతంలో అనేకమార్లు ఆందోళనలు పోరాటాలు నిర్వహించినా సందర్భంలో ఒకసారి వెలిగించి కొన్ని రోజులు వెలిగిన తర్వాత మరలా ఆరిపోయయాని, మళ్లీ వెలిగే పరిస్థితి లేదని, దశాబ్ది ఉతనసవాలు కాదు ప్రమాదాలు జరగకుండా జాతీయ రహదారిపై వెలుతురు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం సమస్యతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీవోకు అందించారు. సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేయకపోతే రోడ్డును దిగ్బంధనం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, గోగుల తిరుమలరావు, దాసరి సీతారాములు, బాలికుంట సీపీఎం గ్రామ కార్యదర్శి చల్లా కృష్ణయ్య, రాయి రాజా, అప్పరి నాగేశ్వరరావులు ఉన్నారు.



## నేడు జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

*కొత్తగూడెం లీగల్, జూన్ 9 - ప్రభాతవార్త:*



జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్మన్ ఆదేశాల మేరకు ఈ నెల 10వ తేదీన జిల్లా కోర్టులో జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. రాజీపడదగిన సివిల్, క్రిమినల్, మనోవరినత, మోటార్ వాహన ప్రమాద కేసులు, బ్యాంకు ప్రీలిటిగేషన్ కేసులను రాజీమార్గం ద్వారా సామరస్యంగా పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ చక్కని అవకాశం అని తెలిపారు. కోర్టులో పరిష్కారం కానీ పెండింగ్ కేసులను ఇరుపక్షాలు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడం ద్వారా డబ్బు, సమయం, ఇరువురు మనసులను గెలుచుకోవచ్చని న్యాయమూర్తి అన్నారు.




## కొత్తకాలనీ జనావాసాల పై నుండి వెళ్ళిన లైన్‌ను మార్చాలి -సీపీయం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని అశోక్‌నగర్ కొత్త కాలనీలో జనావాసాలపై నుండి వెళ్ళినటువంటి 33 కేవీ విద్యుత్ లైన్‌ను వెంటనే మార్చాలని సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 14వ వార్డు పరిధిలో జనరల్ బాడీ సమావేశం ఆకుల సుశీల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. కొత్త కాలనీలో జనావాసాలపై నుండి వెళ్ళినటువంటి 33 కేవీ లైన్ కారణంగా అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, అనేకమార్లు విద్యుత్ అధికారులు దృష్టికి తీసుకువెళ్ళినా లైన్ మార్పుకు చొరవ చూపడం లేదని మండిపడ్డారు. రానున్నది వర్షాకాలం కావడంతో కరెంటు లౌన్ కింద ఉన్న గృహాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురువుతున్నారని తక్షణమే లైన్ పార్టీ కార్యకర్తలు ర్పజలను కదిలించి కార్యక్రమాలు రూపొందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, సొసైటీ డైరెక్టర్ చాట్ల శ్రీనివాస్, పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు, ఫ్రూట్స్ రాము, రాంబాబు, భుయ్యని హైమావతి, వాగ్ధాన లక్ష్మీ, ఆదిలక్ష్మీ, సరోజిని, లీల, పద్మ, ఎర్రంశెట్టి పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## జక్కిరెడ్డి ఔదార్యం

### -గర్భిణీ మహిళకు ఏ పాజిటవ్ రక్తదానం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



భద్రాచలం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జక్కిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అడగగానే స్పందించి రక్తదానం చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారని మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొప్పుల మురళీ అన్నారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ .. భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ములుగు జిల్లా, వాజేడు మండలం, మోరుమురు గ్రామానికి చెందిన కృష్ణమారి అనే గర్భిణీ మహిళ ప్రసవం కోసం చికిత్స పొందుతుంది. ప్రసవానికి సరిపడినంత రక్తం లేకపోవడంతో రక్తం కోసం ఆశ్రయించగా ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచలం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జక్కిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ద్వారా ఏ పాజిటివ్ బ్లడ్‌ను రక్తదానం చేయించి గర్భిణీ మహిళను ఆదుకున్నారు. ఈ సందర్భంగా రక్తదాతకు ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ట్రస్ట్ సభ్యులు, గర్భిణీ బంధువులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## డిగ్రీ కళాశాలకు వాటర్ కూలర్ బహూకరణ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలంలో శుక్రవారం సాయంత్రం ప్రేరణ స్వచ్ఛంద సంస్థ తరుపున 200 లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ కూలర్‌ను విద్యార్థుల సౌకర్యార్థం బహుకరించారు. కళాశాల ప్రధానాచార్యులు డి.భద్రయ్య, వైద్యులు డాక్టర్ జయభారతి,, కమల రాజశేఖర్, ప్రేరణ స్వచ్ఛంద సంస్థ సభ్యులు, ఎస్టీవో సుభద్ర, వికాస తరంగిణి, సభ్యులు వెంకటాచారి, కళాశాల అధ్యాపకులు వీరన్న, కామేశ్వరరావు, సమీరా, ఇతర అధ్యాపకులు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు కొండంత అండ

### -అభివృద్ధి సంక్షేమమే సీఎం కేసిఆర్ ధ్యేయం

### -కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన విఫ్ రేగా కాంతారావు

సారపాక, ప్రభాతవార్త :



భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామపంచాయతీ కార్యాలయం నందు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ 26 మంది లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.26లక్షలు విలువ గల చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు మరియు భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు మాట్లాడుతూ .. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకం ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందని అన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకం నేటి వరకు రూ.14లక్షలు మందికి కళ్యాణలక్ష్మీ పథకాన్ని ప్రభుత్వమిచ్చిందని ఆయన గుర్తు చేశారు. అభివృద్ధి సంక్షేమం విషయంలో సీఎం కేసిఆర్‌ది పెద్ద మనస్సు అని అనేక పథకాలు రూపలక్పన చేసి రాష్ట్రాన్ని ప్రగతి వైపు పరుగుల పెట్టిస్తున్నారని అన్నారు. కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకంలో రూ.1,00,116లు ఆర్థిఖ సహాయం అందిస్తున్నామన్నారు. రైతులకు 24 గంటలు ఉచిత కరెంటు, రైతు బంధు, రైతు భీమా గొల్ల కురుమలకు పంపిణీ మొదలైన అనేక సంక్షేమ పథకాలు చేస్తున్నామన్నారు. సీఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన ఇలాంటి పథకాలు గతంలో ఏ ప్రభుత్వం కూడా అమలు చేయలేదని కేవలం రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువజన విభాగం నాయకులు, పలువురు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి రెడ్ క్రాస్ సొసైటీ సహాయం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:




భద్రాచలం పట్టణం సుభాష్‌నగర్ కాలనీలో బుధవారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో చిరు వ్యాపారం చేసుకునే పకీరయ్య కుటుంబం ఇల్లు పూర్తిగా కాలిపోయి కట్టుబట్టలతో రోడ్డుపై పడ్డారు. సర్వం కోల్పోయిన కుటుంబానికి రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వంటపాత్రలు, దుస్తులు, టార్ బాల్, బకెట్, నిత్యవసర వస్తువులు అందించడం జరిగింది. రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం శాఖ బాధ్యులు డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు, రాజారెడ్డి, సూర్యనారాయణ ఆదేశాల మేరకు రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, బి.వెంకటరెడ్డి, ఆదినారాయణలు అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన ఫకీరయ్య కుటుంబానికి సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలోఓ సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, స్థానిక సభ్యులు విజయ ప్రకృతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చేతి వృత్తిదారులకు ఒక్కొక్కరికి రూ.1లక్ష విలువైన చెక్కులు అందజేత

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బీసీల్లోని కులవృత్తుల్లో ఉన్నవారికి చేతివృత్తి దారులకు పనిముట్లు, ముడిసరుకు కొనుగోలుకు బ్యాంకు లింకేజీ లేకుండా రూ.1లక్ష ఆర్థిక సాయం అందిం చాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ మహోన్నత నిర్ణయం మేరకు శుక్రవారం బూర్గంపహాడ్ మండలంలోని 9 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1లక్ష విలువైన చెక్కులు అందించిన ప్రభుత్వ విఫ్, పినపాక ఎమ్మెల్యే, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావవు, జిల్లా కలెక్టర్ అనుదీప్, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, అధికారలు, బూర్గంపహాడ్ మండల ఎంపీడీఓ వివేక్‌రామ్, పంచాయితీ రాజ్ ఎఈ వెంకటేశ్వరరావు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కూల్చివేసిన మస్జీద్ పునఃనిర్మాణం ఎప్పుడూ ..?

### -ముస్లిం మైనార్టీల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మొహమ్మద్ ఖాన్

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలంలోని మణుగూరు క్రాస్ రోడ్‌లో ఉన్న మస్జిద్‌ను 2019 జూలై 11న ఇటువంటి ముందస్తు నోటీసు సమాచారం లేకుండా తెల్లవారుజామున అప్పటి ఫారెస్ట్ అధికారి దామోదర్ రెడ్డి తన సిబ్బందితో పోలీసు బలగాలతో వచ్చి 80 శాతం పూర్తయిన మస్జిద్‌ను కూల్చిన ఘటన చోటుచేసుకోవడంతో ముస్లిం మైనార్టీల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో మండలంలో ముస్లింకి నిరసనకు పిలుపునివ్వగా సుమారు 200 మంది ముస్లింలు పాల్గొన్నారు. ముస్లిం మైనార్టీల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మొహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ.. ఆ రోజు మండలంలోని రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపీ, సిపిఐ, సీపీఎం, బీఎస్పీ ఇతర పార్టీల నాయకులు మస్జీద్‌ను కూల్చిన విషయాన్ని తెలుసుకుని సంఘీభావం తెలిపారు. మస్జిద్ నిర్మాణానికి శ్రీకారమెన్నడు చేస్తారని, కూల్చివేత జరిగి నాలుగేళ్లయినా నాయకులు, అధికారులు పట్టించుకోవడం లేదని, స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావుకి అనేక మార్లు చెప్పిన, వినతిపత్రం ఇచ్చిన ఎలాంటి ప్రయోజనం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ముస్లీం మైనార్టీల మనోభావాలను, వారి హక్కులను కాలరాయడమే అని ఎద్దేవా చేశారు. మస్జీద్ పునర్నిర్మాణంపై కాలయాపన చేస్తే త్వరలో రిలే నిరాహార దీక్షలు, ఆమరణ నిరాహార దీకకు వెనుకాడబోమని తెలియజేశారు. సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యకుడు యాకుబ్ పాషా, ఉపాధ్యక్షుడు సయ్యద్ యాకోబ్ పాష, సమితి మండల అధ్యకుడు షేక్ సుభాని, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్రాన్ ఖాదిర్, కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ అధ్యకుడు, మస్జిద్ సదర్ మహబూబ్ అలీ, గాంధీనగర్ మస్జీద్ సదర్ రహమత్ పాషా పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహావాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# పిల్లల భవిష్యత్తుకు పునాదులు వేయడానికే జయశంకర్ బడిబాట

## -డీ.డీ. ట్రైబల్ వెల్ఫేర్ ఏపీవో డేవిడ్‌రాజ్

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు, గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రత్యేక చొరవతో బడి బయట ఉన్న గిరిజన పిల్లలను పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు పునాదులు వేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టామని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ ఇన్చార్జి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్‌రాజు అన్నారు. శుక్రవారం దుమ్ముగూడెం మండలంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల ఆర్లగూడెం, నారాయణపేట గ్రామంలోని సింగవరం హ్యాబిటేషన్, గుర్రాల గుంపు హెబిటేషన్‌లో, గిరిజన చిన్నారులు ఉన్న ఇంటింటికి తిరిగి పిల్లలు యొక్క తల్లిదండ్రులకు చదువు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి, మీ పిల్లలను తప్పనిసరిగా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో జాయిన్ చేసి పిల్లల యొక్క భవిష్యత్తును కాపాడాలని అన్నారు. గిరిజన పిల్లల విద్య పట్ల గిరిజన సంక్షేమ వాఖ ఆధ్వర్యంలో ఈనెల మూడో తేదీన



ప్రారంభించిన జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా అన్ని గిరిజన గ్రామాలలో ఉపాధ్యాయులు, అధికారులు ఇంటింటికి తిరిగి పిల్లలను గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో చేర్పించే విధంగా కృషి చేస్తున్నారని, గిరిజన ఆశ్రమ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధనకు తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, విద్యార్థులు భవిష్యత్తుకు పునాదులు వేస్తూ సరికొత్త కార్చచరణ ప్రణాళికలతో విద్యాబోధన జరుగుతుందని, అందుకు తప్పనిసరిగా పిల్లలను గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లోనే చేర్పించే విధంగా గ్రామంలోని పెద్దలు, యూత్‌కు సంబంధించిన యువకులు, పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి పిల్లల చేత పాఠశాల యొక్క ఆవశ్యకత గురించి తెలియ చేస్తూ ఉండగా లిఖిత అనే బాలిక వచ్చి గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలల గురించి పూర్తిగా అవగాహన ఉందని, పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని, గురుకులం సిఓఈ భద్రాచలం ఐదో తరగతి వరకు చదివి ఆరో తరగతిలో ప్రవేశించానని తెలుపుతూ పాఠశాలలో పిల్లలకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి పూర్తిస్థాయిలో డిడి ట్రైబల్ వెల్ఫేర్‌కు వివరించగా ఆమెను అభినందిస్తూ ఈ పాపను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు పాఠశాలలో చేరి బాగా చదువుకోవాలని పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ రమణయ్య, ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాల హెచ్ఎం రామారావు, డిప్యూటీ వార్డెన్ కిషన్, నారాయణపేట ఆశ్రమ పాఠశాల హెచ్‌శ్రీం నాగేశ్వరరావు, ఆంగ్ల ఉపాధ్యాయుడు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సకాలంలో పాఠపుస్తకాలు అందించాలి

## -ఇంచార్జ్ వ్యవస్థను రద్దు చేయాలి -సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

విద్యాసంవత్సరం సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో సకాలంలో పాఠ్య పుస్తకాలు అందించాలని ఇంచార్జ్‌గా వ్యవహరిస్తున్న ఎంఈవో వ్యవస్థను రద్దు చేసి పర్మినెంట్ ఎంఈవోను నియమించాలని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద అనుబంధం పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షురాలు కారం సంధ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలం నారాయణరావుపేట గ్రామంలో గురువారం జరిగిన ఆ సంఘ సమావేశంలో కారం సంధ్య పాల్గొనిమాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను గాలికి వదిలేసిందని ఓట్లు, సీట్లు కోసమే ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన దుయ్యబట్టారు. విద్యా




సంవత్సరం సమీపిస్తున్నా విద్యావ్యవస్థలోని సమస్యలు ఎక్కడివి అక్కడే ఉన్నాయని, గత కొన్ని సంవత్సరాలుగా దుమ్ముగూడెం మండలంలో ఇంచార్జ్ ఎంఈవో పాలన కొనసాగడం వల్ల విద్యావ్యవస్థ కుంటుపడుతుందని ఆమె అన్నారు. హాస్టల్‌లోని టీచర్ పోస్టులను భర్తీ చేయాలని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ కన్వీనర్ ఎం. శివప్రశాంత్, రాజేష్, శశంత్, ప్రకాష్, రవి, జయప్రకాష్, రామకృష్ణ, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించి వారి భవిష్యత్తుకు పునాదులు వేయాలని సంకల్పంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జయశంకర్ బడిబాట కార్యక్రమం ఎన్నో సత్ఫలితాలను ఇస్తుంది. ఈకోలోనే గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 3న ప్రారంభించిన బడిబాట కార్యక్రమం బూర్గంపహాడ్ బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాల ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.దేవ్‌సింగ్, కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు రూప్లా, భాస్కర్ నేతృత్వంలో గొత్తికోయ గిరిజన గ్రామాలను తిరుగుతూ బడి బయట ఉన్న పిల్లలను ఆశ్రమ పాఠశాలలో చేర్పించేందుకు వినూత్న కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గిరిజన ఆశ్రమ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధనకు తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేస్తూ సరికొత్త కార్యచరణ ప్రణాళికలతో విద్యాబోధన



జరుగుతుందన్నారు. బడిని విడిచి అడవికి వలస బాట పట్టిన గొత్తి కోయ పిల్లలు తిరిగి బడికి రప్పించే ప్రయత్నంలో వారిని చైతన్యవంతం చేసినందుకు విన్నుతమైన చేసినందుకు విన్నుతమైన కార్యక్రమలు చేపట్టామని జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఈనెల మూడు నుంచి వరుసగా ఈ కార్యక్రమాన్ని సమస్యాత్మకంగా ఉన్న గ్రామాల్లో బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్చే ప్రయత్నం ఎంతో కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే గుండాలపాడు, రాజీవ్‌నగర్, చలమానగర్, శ్రీరాంపూర్ తదితర గ్రామాల్లో బడిబాట కార్యక్రమాన్ని చేపట్టి బడి బయట ఉన్న విద్యార్థులను బూర్గంపహాడ్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో చేర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, చంద్రయ్య, ముత్తయ్య, బాబురావు, ధరాయ్య, లక్ష్మయ్య, సమ్మయ్య, రామయ్య, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.




# వరప్రధాత షిర్డి సాయి మందిర్ 13వ గురు పౌర్ణమి వేడుకల ఆహ్వాన శుభపత్రిక ఆవిష్కరణ

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :



గాంధీచౌక్ వరప్రదాత షిర్డి సాయి మందిరంలో ఈనెల 23 శుక్రవారం సాయి మాలధారణ ఉదయం 9 గంటల నుండి ప్రారంభమై జూలై 3 సోమవారంతో ముగుస్తాయని, ప్రతి రోజు బాబా వారికి ఉదయం 6 పాలాభిషేకం, ఉదయం 10 గంటలకు బాబా విష్ణు వరప్రదాత మహిళలచే విష్ణుసహస్రనామ పారాయణము ఉదయం 10:30 నిమిషలకు సాయి భజన మండలి వారిచే భజన కార్యక్రమం, సాయంత్రం 6:30 నిమిషలకు దీక్షాపరులచే శ్రీసాయి పాదుక పూజ జరుగుతుందని ఆలయ ఛైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. మాల ధర్నా ధరించిన భక్తులకు అల్పాహారం ఏర్పాటు ఉందన్నారు. ఈ 11 రోజుల కార్యక్రమాలకు భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పొట్టి వెంకట దుర్గాప్రసాద్, అర్వపల్లి నిరంజన్, కురువెళ్ళ జగన్‌మోహన్‌రావు, కాకరపర్తి సూర్యనారాయణ, వేములపల్లి నరేష్, గన్నరపు నాగేశ్వరావు, శీలం హనుమంతరావు, రూప, బోనగిరి ఉమేష్, నూనె శ్రీనివాసరావు, ఆకుల గణపతి రాజు, మడిశెట్టి విజయకుమార్, ఐవిడి కిరణ్‌కుమార్, మామిడి చంద్రగుప్త, రంగ సీతయ్య, మురళీ కృష్ణ, తీర్థాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలు నెరవేర్చని ప్రభుత్వానికి ఉత్సవాలు నిర్వహించే నైతిక హక్కు లేదు

## -సిపిఐ(ఎంఎల్) ప్రజాపంధా

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :

ఖమ్మం నగరంలో 1వ డివిజన్ కైకోండయ్యగూడెం 7వ డివిజన్ ఖానాపురం హవేలీ ఏరియాలో దశాబ్ది ఉత్సవాల పేరుతో ఆర్భాటాలు నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి కేసీఆర్‌కు ఉత్సవాలు నిర్వహించే నైతిక అర్హత లేదని ప్రజల ఆకాంక్షలు నెరవేర్చని ప్రభుత్వానికి ఆ హక్కు లేదని పార్టీ ఖమ్మం నగర కార్యదర్శి కామ్రేడ్ ఝాన్సీ పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ సిహెచ్.శిరోమణి అన్నారు. ప్రజాపంధా రాష్ట్ర ఏడవ మహాసభ పిలుపు మేరకు శుక్రవారం ఖమ్మం నగరంలో వివిధ ప్రాంతాలలో ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ.. గడిచిన 10 సంవత్సరాల కాలంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేసిందని, నిరుద్యోగాన్ని పెంచిందని, ఐదు లక్షల కోట్ల అప్పులు చేసి, ప్రజల నైతిక భారం మోపిందని, కాంట్రాక్టు వ్యవస్థ ఉందని చెప్పిన కేసీఆర్ క్రమబద్ధీకరణ చేయడంలో విఫలమయ్యాడని, డబుల్ బెడ్ రూమ్‌లో ఇవ్వడంలో కేసీఆర్ మోసం చేశాడని అన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటాన్ని ఉధృతం చేయాలని అన్ని వర్గాల ప్రజల్ని కోరారు. దీక్ష దివస్ సందర్భంగా 12వ తారీకు రోజున ఖమ్మం జిల్లా కేంద్రంలో దీక్ష దివస్‌ను నిర్వహిస్తున్నామని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు ఖమ్మం ఏరియా కార్యదర్శి కొయ్యల శ్రీనివాస్, పీవైఎల్ ఖమ్మం నగర కార్యదర్శి చందు, పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ, చింతిరాల నాగయ్య, రాంబాబు, నాగరాజు, వెంకన్న, రామనాథం తదితరులు పాల్గొన్నారు.






# సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శం తెలంగాణ

**- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

రాయపర్తి, జూన్ 2, ప్రభాతవార్త

సంక్షేమ పథకాల అమలులో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని కిష్టాపురం విఆర్ గార్డెన్‌లో తెలంగాణ దశాబ్ధి ఉత్స వాలలో భాగంగా ఏర్పాటు చేసిన సంక్షేమ సంబరాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్‌ఫండ్ బీసీ కులాలకు లక్ష రూపాయల చెక్కులను ఆయన పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ముఖంలో సంతోషం చూడాలన్న సంకల్పంతోనే సీఎం కేసిఆర్ రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలతో పాటు సంక్షేమ పథకాలను కూడా అమలు చేస్తూ ప్రజల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసిఆర్ నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమాలను సమంగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా మార్చింది అన్నారు. మన రాష్ట్రం నియోజకవర్గంలో అమలు అవుతున్నదని పథకాలు దేశంలో ఎక్కడా అమలు కావడం లేదన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ ఆయా పథకాలను ప్రజలకు



వివరించారు. రాష్ట్రము ఏర్పడి పదేళ్లలోనే మన పథకాలు అభివృద్ధి వల్ల దేశానికి ఆదర్శంగా నిలిచారం సీఎం కేసిఆర్ గారి ప్రగతి సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజా జీవితాల్లో గుణాత్మక మార్పు వచ్చింది. నేడు తెలంగాణ అభివృద్ధి, సంక్షేమాల్లో ఒక మోడల్‌గా దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాజనీతిని కనబరుస్తూ పనిచేస్తే ఎలాంటి ఫలితాలు సాధించవచ్చో తెలిపేందుకు తెలంగాణ ప్రగతి ఒక కోలమానం అని తెలిపారు. నేడు తెలంగాణలో సబ్బండ వర్గాల జీవితాల్లో వెల్లివిరుస్తున్న సుఖసంతోషాలే అందుకు నిదర్శనం. మూడున్నర కోట్ల జనాభా ఉన్న రాష్ట్రంలో 44,12,882 మందికి ప్రతి నెల ఆసరా పెన్షన్లు అందిస్తున్నామన్నారు. ఆడపిల్ల పెండ్లి కోసం ఆర్ధిక భారంతో కుంగిపోయే నిరుపేద కుటుంబాలను పెండ్లి ఖర్చుల అవస్థలనుంచి గట్టెక్కించడానికి రాష్ట్రంలోని ప్రతీ పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం చేయాలని సీఎం కేసిఆర్ నిర్ణయించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ వర్గాలకు కళ్యాణలక్ష్మి పథకాన్ని మైనార్టీలకు షాదీముబారక్ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నది. ఆడబిడ్డ పెండిన ఖర్చులకుగాను, రూ. 100116 ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అడీషనల్ కలెక్టర్ శ్రీవాత్స వకోట, డిఆర్‌డిఓ పీడీ సంపత్‌రావు, ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నరసింహనాయక్, జిల్లా నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుట్టు నరసింహాచార్యులు, పిఎసిఎస్ చైర్మన్ కుందురు రామచంద్రారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస ధు, ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, ఎండి. నయిం సర్పంచ్‌లు, గారే నర్స య్య, సూదుల దేవేందర్, కుక్కల భాస్కర్, చెడుపాక కుమార్, కోదాటి దయాకర్, నలమాశ సారయ్య, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఐత రాంచందర్, ఎంపిటిసిలు భూక్య క్రాంతి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సర్వసభ్యసమావేశంలో గళమెత్తిన ఎంపీపీ

అశ్వాపురం,జూన్09,ప్రభాతవార్త.



భద్రాద్రి కొత్తగూడెం జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య అధ్యక్షతన శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో అశ్వాపురం ఎంపీపీ ముత్తినేని సుజాత గళమెత్తారు. గత సంవత్స రం జులై మాసంలో గోదావరి ముంపు ప్రాంత ప్రజలను ఒడ్డుకుచేర్చిన పడవ కూలీలకు ఇంతవరకు ప్రభుత్వం డబ్బులు చెల్లించలేదని, మండలంలో పోడు భూముల సర్వే పూర్తిస్థాయిలో జరుగలేదని, గోదావరి ముంపుకు గురైన కొంతమంది ఇండ్లకు నేటివరకు పదివేల రూపాయల పరిహారం అందలేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం బాధితులను ఆదుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు ఎం.డి షరీఫుద్దిన్ పాల్గొన్నారు.

## ప్రజాగర్జన బహిరంగసభను జయప్రదం చేయండి

అశ్వాపురం,జూన్09,ప్రభాతవార్త.




పాలన విస్మరించిన పాలకులకు వ్యతిరేకంగా ప్రజలను మరింత చైతన్యవ ంతులను చేసి తగిన గుణపాఠం చెపుతామని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు కమటం వెంకటేశ్వరావు పిలుపునిచ్చారు. ప్రజాసమస్యల పరిష్కారంకోసం లక్షమందితో ఈ నెల11న కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో నిర్వహించే ప్రజాగర్జన బహిరంగసభ గోడపత్రికలను శుక్రవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పాలనలో ప్రజలకు అభద్రతాభావం నెలకొందని, ఈ పరిస్థితిలో ప్రజలందరూ ఏకమై కార్పోరేటర్లకోసం పనిచేస్తున్న ప్రధాని నరేంద్రమోడీని గద్దె దించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజలు నేరుగా సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పించాలని అన్నారు. 11లక్షల ఎకరాల పోడుభూములకు పట్టాలిస్తామని ప్రకటించిన కేసీఆర్ ఆ సంఖ్యను తగ్గించారని, వాస్తవ పరిస్థితిని గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, ఎఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, అమెర్ధా సర్పంచ్ బండ్ల సీతమ్మ, మండల సహాయ కార్యదర్శులు కొండపర్తి ప్రసాద్, రాయపూడి రాజేష్, పోతురాజు ముత్తయ్య, బండ్ల వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన చీఫ్‌విప్

ప్రభాతవార్త- హన్మకొండ:

కాజిపేట ప్రాంత బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్స వ పూజా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌తో పాటు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాజిపేట ప్రాంత డివిజన్ల కార్యకర్తలకు, ప్రజలకు సులభతరం కోసం ఈ కార్యాలయం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కాజిపేట ప్రాంత డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

పర్వతగిరి, జూన్ 9, ప్రభాతవార్త




విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉన్నతులుగా తీర్చిదిద్దాలని ఎంఇవో సత్యనారాయణ అన్నారు. శుక్రవారం గోపనపల్లి గ్రామంలో జరుగుతున్న మన ఊరు మన బడి అభివృద్ధి పనులను సమీక్షించారు. గ్రామంలో విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లిన ఎంఇవో గ్రామస్తులను ఉద్దేశించి మన ఊరు మన బడి కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్న మౌళిక వనరుల అభివృద్ధి మధ్యాహ్న భోజనం, ఉచిత యూనిఫామ్, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటు పుస్తకాలు, వర్స్ బుక్స్, స్కాలర్‌షిప్స్, డిజిటల్ తరగుతులు మొదలైన పథకాలను వినియోగించుకోవాలంటే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోనే అడ్మీషన్ పొందాలని అన్నారు. గోపనపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగమూర్తి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూర్ణచందర్, గ్రామ సర్పంచ్ పంజా మహేష్, ఎంపిటిసి సూర రమేష్, అనంతారం గ్రామ సర్పంచ్ తౌటు దేవేందర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, వాసవి, అబ్దుల్ గఫర్, కుమారస్వామి, ఫరీద్, శ్రీధర్, సదానందం, ప్రణయ్‌కుమార్, దామోదర్, కరుణాకర్, శ్వేత, అంగన్వాడీ టీచర్లు ఉపేంద్ర సరిత, ఎస్ఎంసీ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

పర్వతగిరి, జూన్ 9, ప్రభాతవార్త

విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉన్నతులుగా తీర్చిదిద్దాలని ఎంఇవో సత్యనారాయణ అన్నారు. శుక్రవారం గోపనపల్లి గ్రామంలో జరుగుతున్న మన ఊరు మన బడి అభివృద్ధి పనులను సమీక్షించారు. గ్రామంలో విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లిన ఎంఇవో గ్రామస్తులను ఉద్దేశించి మన ఊరు మన బడి కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్న మౌళిక వనరుల అభివృద్ధి మధ్యాహ్న భోజనం, ఉచిత యూనిఫామ్, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటు పుస్తకాలు, వర్స్ బుక్స్, స్కాలర్‌షిప్స్, డిజిటల్ తరగుతులు మొదలైన పథకాలను వినియోగించుకోవాలంటే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోనే అడ్మీషన్ పొందాలని అన్నారు. గోపనపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగమూర్తి, పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యం

**- తెలంగాణ ఆత్మబంధు సీఎం కేసిఆర్**

ప్రభాతవార్త- హన్మకొండ:

సబ్బండ వర్గాల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ చీఫ్‌విప్ పశ్చిమ శాసన సభ్యులు బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్స వాల్లో భాగంగా అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన సంక్షేమ సంబురాల కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలకు ఆసరా నిస్తున్న ప్రభుత్వం. దళితుల జీవితాల్లో వెలుగు నింపేందుకు దళితబంధు, ఆడబిడ్డ పెళ్లికి మేనమామగా కేసిఆర్ అందిస్తున్న సహాయమే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, అన్నదాతకు అండగా ఉండేందుకు రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంటు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల విద్యార్థులకు ఉన్నత చదువులు అందించేందుకు గురుకులాలు. బీసీ చేతి వృత్తి కులాలకు ఆర్థిక సాయంగా లక్ష రూపాయలు గొల్ల కురుమలకు గొర్రెల పంపిణి, బీసీ, మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, విద్యార్థులు విదేశీ ఉన్నత విద్య కోసం మహాత్మ జ్యోతిబాపూలే, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్, బీసీ కార్మికులు, గీతన్నలు, నేతన్నలకు ప్రత్యేక పెన్షన్, ఎస్సీలకు, 100 యూనిట్లు, రజక, నాయిబ్రాహ్మణులకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అన్ని కులాలకు ఆత్మగౌరవ భవనాలు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ స్టడీ సర్కిల్ ఏర్పాటు, అన్ని కులాల పండుగలకు ప్రత్యేక కానుకలను తెలంగాణ అందిస్తోందన్నారు. విద్యార్థులందరికి స్కాలర్‌సిప్స్, ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతం, సమీకృత కలెక్టర్లు, పోలీస్ కమీషనరేట్ల అభివృద్ధి, నూతన ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం, రెండో విడుత గొర్రెల పంపిణిలో భాగంగా 24 మంది లబ్ధిదారులకు గొర్రెలను పంపిణి చేయడం జరిగిందన్నారు. 108 మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు 1,08,12,528 విలువైన చెక్కులను అందజేశారు. జీవో నెంబర్ 58, 59 కింద నిరుపేదలైన వారికి 11 మందికి పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్, మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ సిక్తాపట్నాయక్, అడీషనల్ కలెక్టర్ సుంధ్యారాణి, జిల్లా రైతు బందు సమితికోఆర్డినేటర్ లలితయాదవ్, మైనారిటీ కమీషన్ మెంబర్ దర్శన్‌సింగ్, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



# సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే హరిప్రియ

ఇల్లెందు, ప్రభాతవార్త : సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. ఇల్లెందులో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సంక్షేమ సంబరాల కార్యక్రమం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ



కార్యాలయం ఆవరణలో జరిగింది ఈసందర్భంగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్న ప్రభుత్వమని ఎమ్మెల్యే కొనియాడారు. స్వరాష్ట్రం రాక ముందు, వచ్చాక పరిస్థితులను ప్రజలు గమనించాలని, ముఖ్యంగా యువత తెలుసుకోవాలని, ఆనాడు పల్లెల్లో కరెంటు ఉంటే వార్త, నేడు కరెంటు పోతే వార్తగా కేసీఆర్ ముందుచూపు ఆలోచనతో రాష్ట్రంలో 24 గంటల పాటు కరెంటు నిత్యంగా సరఫరా చేస్తున్నారని తెలిపారు. ఆనాటి ఆంధ్ర పాలకుల కుట్ర పూరితంగా మన ప్రాంత నిధులు మళ్లించున్నారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ రావడం మన



అదృష్టమన్నారు. ఆసరా పెన్షన్లు పారదర్శకంగా అందిస్తున్నారని, పేదింటి ఆడపడుచులకు రూ.1,00,116 కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ఇస్తున్నారని వివరించారు. అడుగంటిన నీటిని మిషన్ కాకతీయ ద్వారా చెరువులు పునరుద్ధరణ చేసి జలకళ పెంచిన ఘనత కూడా కేసీఆర్‌దేనని ఎమ్మెల్యే తెలిపారు. కులవృత్తులు ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, వ్యవసాయం దండగ అన్న గత పాలకులకు చెంప పెట్టుగా నేడు వ్యవసాయాన్ని ఒక పండుగలా చేసిన ఘనత కూడా కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంట్ లాంటి పథకాలు పెట్టి ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నారని కొనియాడారు. గృహలక్ష్మి పథకంలో సొంత జాగ ఉన్న ప్రతి వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరీ కూడా చేస్తున్నారని తెలిపారు. ప్రవేటు పాఠశాలలు, కళాశాలలకు ధీటుగా గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య పౌష్టికాహారం అందిస్తున్న ఘనత కూడా ప్రభుత్వానిదేనని కొనియాడారు. సంక్షేమ పథకాలు బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో లేవని అందరూ గుర్తించాలని తెలిపారు. మహిళల భద్రతకు షీటీమ్స్ ద్వారా రక్షణ చర్యలు చేపట్టారని వివరించారు. పల్లెప్రగతి, పట్టణ ప్రగతి ద్వారా గ్రామాలు, పట్టణాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. గొల్ల కురుమలు ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే ఆశించారు. వారి కోసం రెండో విడత గొర్రెల పంపిణీని ఈ



సందర్భంగా చేపట్టారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆంగోత్ బింధు, జిల్లా సంక్షేమాధికారి సబిత, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, తహసిల్దార్ కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్ అంకుషావలి, డీసీసీబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బర్మావత్ లాల్‌సింగ్, ఆత్మకమిటీ ఛైర్మన్ బావుసింగ్, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి పులిగండ్ల మాధవరావు, వివిధ మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు, తహసిల్దార్లు, నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల్లో తెలంగాణ నెంబర్ వన్

మరిపెడ, జూన్9, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం సంక్షేమ రంగాలలో నెంబర్‌వన్‌గా నిలిచిందని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలోని ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సంక్షేమ సంబరాలు అంబరాన్నంటాయి. నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఇండ్ల పట్టాలు లబ్ధిదారులకు అడిషనల్ కలెక్టర్ అభిలాషఅభినవ్‌తో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో హస్మంతుని గుడిలేని ఊరు, బిఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకం అందని ఇల్లు లేవనడంలో అతిశయోక్తి లేదన్నారు. ప్రతి కుటుంబంలో ఎదో విధంగా



లబ్దిపొందిన వారే ఉన్నారన్నారు. దేశ చరిత్రలో తెలంగాణ రాష్ట్రం సంక్షేమ రంగంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. రైతులకు రైతుబంధు ద్వారా పది విడుతల్లో 65లక్షల మంది రైతు ఖాతాల్లోకి 65వేల కోట్ల రూపాయలు జమచేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. రైతులకు 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్, అందిస్తూ సబ్సిడి రుణాలు, ఆసరా పెన్షన్లు, రైతుబీమా, కులవృత్తుల వారికి చేయూతనిస్తున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పిటిసి తేజావత్



శారదరవీందర్, మున్సిపల్ ఛైర్మన్ సిందూరకుమారి, మాజీ ఒడిసిఎంఎస్ ఛైర్మన్ మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి వెంకన్న, వైస్ ఎంపిపి గాదె అశోక్‌రెడ్డి, తహశీల్దారు పిల్లి రాంప్రసాద్, ఎంపిడిఓ కె.ధన్‌సింగ్, ఏపిఎం రాములు, మండల ప్రత్యేక అధికారి సుధాకర్, వివిధ మండలాల ఎంపిపిలు, జెడ్పిటిసిలు, ఎంపిడివోలు, తహశీల్దార్లు, ఆర్ఐలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### అన్నివర్గాల ప్రజల అభివృద్ధియే లక్ష్యంగా తెరాస ప్రభుత్వం

గార్ల, జూన్9 ప్రభాతవార్త: రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతు అన్నివర్గాల ప్రజల అభివృద్ధియే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుందని ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియనాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన సంక్షేమశాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్సవాలలో ఆమే ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ముస్లీం మైనార్టి సంక్షేమశాఖ ద్వారా మంజూరైన కారును లబ్ధిదారుడు అఫ్జల్‌ఖాన్‌కు కారును అందజేశారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు అన్ని వర్గాల ప్రజలకు నిధులను కేటాయిస్తు వారి అభివృద్ది కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి



తీసుకెళ్ళి అర్హులైన లబ్దిదారులకు అందేవిధంగా అదికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్, మండల రైతుబంధు సమితి అద్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, మండల నాయకులు, తదితరులున్నారు.

### సివిల్ ఆసుపత్రిలో ముగ్గురు ప్రత్యేక వైద్యులు నియామకం

గార్ల, జూన్9 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మరో ముగ్గురు ప్రత్యేక వైద్యులను జిల్లా వైద్యాధికారులు నియామకం చేసినట్లు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ టి.రాజేష్ తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి తెవాలనే లక్ష్యంగా ప్రభుత్వం ఆదేశాల మేరకు జనరల్ సర్జన్ విభాగానికి వైద్యులు డాక్టర్ వినిల్‌రెడ్డి, ఛాతిఫిజీషియన్ విభాగానికి వైద్యులు డాక్టర్ సతీష్, చర్మవ్యాధుల విభాగానికి వైద్యులు డాక్టర్ అర్జున్,లను నియమించినట్లు తెలిపారు. మండల ప్రజలు సంబందిత వైద్యుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ టి.రాజేష్ సూచించారు. ఈకార్యక్రమంలో వైద్యాధి కారులు రాజ్‌కుమార్ జాదవ్, హన్మంతరావు, తదితరులున్నారు.




### ఏపీజీవిబి సేవలను సద్వినియోగం చేసుకోవాలి



టేకులపల్లి, ప్రభాతవార్త: ఏపీజీవిబి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీజీవిబి సీనియర్ మేనేజర్ ఆపరేషన్స్ నెహ్రూ శుక్రవారం అన్నారు. ఏర్రాయిగూడెం గ్రామానికి చెందిన ఈసాల స్వామి గత కొన్ని నెలల క్రితం ప్రమాదంలో మృతి చెందడంతో మృతుని భార్య ఈసాల రాములమ్మకు ఇరవైలక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. 436 చెల్లించి ప్రధాన మంత్రి జీవనజ్యోతి భీమ యోజన స్కీంలో చేరితే రెండు లక్షల జీవిత భీమా, 20 చెల్లించి ప్రధానమంత్రి సురక్ష భీమ యోజన (రెండు లక్షల ప్రమాదభీమా , వెయ్యి చెల్లిస్తే ఇరవై లక్షల ప్రమాద భీమ లభిస్తుందని అదేవిధంగా నగదు రహిత లావాదేవీలను వినియోగదారులను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వీసం నిర్మల, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, నోడల్ ఆఫీసర్ సునీల్, బోడు బ్రాంచి మేనేజర్ చంద్రశేఖర్, బ్యాంకు సిబ్బంది హూస్సేన్ ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా గర్జన బహిరంగ సభను జయప్రదం చేయండి



టేకులపల్లి, ప్రభాతవార్త: ఈ నెల 11న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా గర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు కే. సారయ్య పిలుపు నిచ్చారు. శుక్రవారం సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, దళిత బంధు, గిరిజనబంధు అందరికి వర్తింపజేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని తదితర డిమాండ్ల పై జూన్ 11న అదివారం జరిగే బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవరగ సభ్యుడు దేవరకొండ శంకర్, గుగులోత్ రాంచందర్‌నాయక్, ఏఐటియుసి జిల్లా నాయకులు మోజెస్, ఎజ్జు భాస్కర్, గుగులోత్ శ్రీను, వాసం భద్రయ్య, అయిత శ్రీరాములు, బానోత్ వీరన్న, తేజావత్ లక్ష్మణ్, ఈసం నరేష్, బండా వెంకటనర్సు , గుగులోత్ సోని తదితరులు పాల్గొన్నారు.

### ఫ్రైడే డ్రైడే పరిశీలన

టేకులపల్లి, ప్రభాతవార్త:



మండల వ్యాప్తంగా జరుగుతున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమంను ఇల్లందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దోమల పెరిగే స్థలాలు, నీటి నిల్వలు ఉన్న కూలర్లు, ఫ్రిడ్జ్‌లు, కొబ్బరి బోండ ఆలు, టైర్లు, పాతబడిన గాబులు, కుండల, రోళ్ల , శుభ్రం చేయని కాలువలు తదితర వాటిల్లో నిల్వ ఉన్న మంచి నీటిలో డెంగ్యూ, చికెన్‌గున్యా లకు కారణమైన టైగర్ దోమ విస్తృతంగా పెరుగుతుందని, రాబోయే వర్షాకాలంలో దోమ కాటు వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సులానగర్ వైద్యాధికారి దినేష్, వైద్య సిబ్బంది, ఆశకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం ముందంజ

-గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి-స్వయం ఉపాధి కల్పన ప్రభుత్వ లక్ష్యం

-సంక్షేమ పథకాల సంబురాల్లో ఎమ్మెల్యే మెచ్చా-రెండో విడత గొర్రెల పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే

*దమ్మపేట, జూన్ 9 ప్రభాతవార్త:*

అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర



అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మండల కేంద్రం దమ్మపేటలోని మార్కెట్‌యార్డులో నియోజకవర్గస్థాయి తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాల సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మెచ్చా రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా నారంవారిగూడెంకు చెందిన లబ్దిదారులకు 6యూనిట్ల గొర్రెలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మొదటి విడత గొర్రెల పంపిణీలో సూమారు 3711యూనిట్లు పంపిణీ చేయడం



జరిగిందని అన్నారు. రెండో విడతలో 1480 యూనిట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దీంతో పశుసంపద అభివృద్ధితో పాటు గొర్రెల పెంపకం దారుల జీవితాలలో ప్రభుత్వం వెలుగులు నింపుతుందని అన్నారు. స్వయం ఉపాధి కల్పన లక్ష్యంగా కెసిఆర్ కృషిచేస్తూ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంలో పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రైతాంగానికి రైతుబంధు, రైతుభీమా, 24గంటల ఉచిత కరెంట్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కెసిఆర్‌కిట్టు, న్యూట్రిషన్ కిట్టు, మిషన్ భగీరథ, పలు ప్రాజెక్టుల నిర్మాణం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల అభివృద్ధి, ఆసరా పథకం ద్వారా వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు పింఛన్లు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలను ప్రజలకు చేరువ చేస్తూ కెసిఆర్ ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. భారతదేశం మొత్తం తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తుందన్నారు. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు ఎమ్మెల్యేకు గొంగలి కప్పి, గొర్రె పిల్లను బహుమతిగా ఇచ్చారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే మెచ్చా



నాగేశ్వరావు ముందుగా మండలంలోని మారప్పగూడెం, జమేదారుబంజర, మండల కేంద్రం దమ్మపేటలో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు, ఎంపిపి సోయం ప్రసాద్, యాదవసంఘ జిల్లా నాయకులు దొడ్డాకుల రాజేశ్వరరావు, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, మండల పశువైద్యాదికారి మన్యం రమేష్‌బాబు, సర్పంచ్ ఉయ్యాల చిన్నవెంకటేశ్వరావు, బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ పాలనకు చరమగీతం పాడండి: తాటి

*అన్నపురెడ్డిపల్లి, జూన్ 09 , ప్రభాతవార్త*

రానున్న ఎన్నికలలో కేసిఆర్ కుటుంబ పాలనకు చరమగీత ం పాడి తెలంగాణా ఇచ్చినకాంగ్రేస్ పార్టీని ఆదరించాలని మాజీ శాసన సభ్యులు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంకమ్మ, గోపయ్య, తిరుపతమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో కాంగ్రేస్ శ్రేణుల ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ యూత్ డిక్లరేషన్‌లో భాగంగా తెలంగాణా యువత, యువశక్తిని మేల్కొలిపే విధంగా ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ క్విజ్ కాంపిటేషన్ కరపత్రాలను, ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 నుండి 35 సంవత్సరాల వయసు ఉన్న యువత ఈ ఆన్‌లైన్ క్విజ్



కాంపిటేషన్ లో పాల్గొనేందుకు 7661899899 నెంబరుకు మిస్‌డ్ కాల్ ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకువాలని, రిజిస్ట్రేషన్ చేయించుకున్న అభ్యర్ధులు జూన్ 18 వ తేదీ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటలవరకు నిర్వహించే ఆన్‌లైన్ క్విజ్ కాంపిటేషన్‌లో పాల్గొని 60 నిమిషాల సమయంలో 60 ప్రశ్నలకు సమాదానాలుఇవ్వవలసి ఉంటుందని, గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా లాప్‌టాప్, రెండవ బహుమతిగా స్మార్ట్‌ఫోన్, మూడవ బహుమతి టాబ్‌లెట్ తో పాటు ప్రోత్సాహక బహుమతులు కూడా ఉంటాయన్నారు. నియోజక వర్గంలోఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళకు ఎలక్ట్రిక్ స్కూటర్ ఇవ్వబడుతుందన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోని యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు చెరుకూరి రవి, చల్లా రమేష్, దోసపాటి రాంబాబు, ఇనపనూరి రాంబాబు, బాణావతు భీముడు, చల్లా పుల్లయ్య, నాగరాజు, అభిమానులు పాల్గొన్నారు.

## దశాబ్ధి ఉత్సవాల్లో తిరుగుబాటు

*కురవి, జూన్9, ప్రభాతవార్త*

మండలంలోని చంద్యాతండా గ్రామంలో తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలు చేసే అర్హత ఎవరికి లేదని బిఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు రాందాస్ శుక్రవారం వాదించాడు. దీంతో ప్రజాప్రతినిధులు నీకు సంబంధం లేదంటూ అతనికి హెచ్చరికలు జారీ చేశారు. రాందాస్ మాట్లాడుతూ.. అభివృద్ధికి నోచుకొని తమ గ్రామంలో ఉత్సవాలు నిర్వహించోద్దన్నారు. వాటర్‌ప్లాంట్ నిర్మించి దాదాపు మూడు సంవత్సరాలు కావోస్తున్నా ఇప్పటికీ ప్రజలకు త్రాగునీటి సౌకర్యం లేదన్నారు. కొన్ని రోజులు రూ.5కి క్యాన్ చొప్పున పోయ్యగా ఇటీవల కాలంలో అది పూర్తిగా బంద్‌చేశారన్నారు. గ్రామప్రజలకు నీరు కావాలంటే ఇప్పుడు కిలోమీటరు దూరంలో ఉన్న తట్టుపల్లికి వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇన్ని అవస్థలుపడుతున్న ప్రజల సమస్యలు పట్టించుకొని మీరు ఏం అభివృద్ధి చేశారని గ్రామంలో దశాబ్ధి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. గ్రామంలో హరితహారం మొక్కలు ఎక్కడా కనిపించడంలేదంటూ, పెరుకే క్రీడాప్రాంగాణం బోర్డు పెట్టారని ఆడుకోవడానికి సరిపడ ప్రదేశం కూడా లేదని వాపోయాడు.

## జమీన్, జవాబ్ సభను జయప్రదం చేయాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూన్9, ప్రభాతవార్త*

మానుకోటలో మాకు జాగ కావాలి అనే నినాదంతో తలపెట్టిన జమీన్ జవాబ్ సభను జయప్రదం చేయాలని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్ సారధి కోరారు. శుక్రవారం సంబందిత కరపత్రాలను నాయకులతో కలసి ఆవిష్కరించారు. సకల జనులు పోరాడి సాదించుకున్న తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాలు జరుపుకుంటున్న వేళ పేద ప్రజల ఆత్మగౌరవ సొంతింటికల సాకారం చేసేవిధంగా ప్రభుత్వం భూమిలేని వారికి ఇంటి స్థలాలు పంచాలన్నారు. వేలాది ఎకరాల ప్రభుత్వ భూమి అంగబలం, అర్థబలం, అధికార బలం ఉన్న వారి చేతుల్లో ఉందని దానిని పేదప్రజలకు పంచాలన్నారు.

## కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మాటల ప్రభుత్వలే

*నర్సింహులపేట,జూన్ 9, ప్రభాతవార్త*

కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మాటల ప్రభుత్వలే తప్ప, ప్రజలకు పనిచేసే ప్రభుత్వాలు కాదని కాంగ్రేస్ పార్టీ యువజన విభాగం నాయకులు చిర్ర సతీష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పడమటిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....గత ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారన్నారు. ఇప్పటికైన ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనియెడల కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.




## కాంగ్రెస్ డిక్లరేషన్ పత్రాలు పంపిణీ



*అశ్వారావుపేట రూరల్, జూన్ 9 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని ఆసుపాక గ్రామంలో హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ పత్రాలను కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. శుక్రవారం జరిగిన ఈకార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి ఏనుగుల అర్జున్‌రావు, టిపిసిసి సభ్యురాలు సున్నం నాగమణిలు పాల్గొని రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలపై ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈనెల 18న జరిగే ఈ క్విజ్‌పోటీలో పాల్గొనే వారికి మొదటి బహుమతి లాప్‌టాప్, ద్వితియ బహుమతి స్మార్ట్ ఫోన్, మూడో బహుమతి ట్యాబ్‌లేట్ అంతే కాకుండా మన నియోజకవర్గంలో మహిళ టాపర్‌లకు ఎలక్ట్రికల్ స్కూటర్, ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మ రాంబాబు, ముష్టిన శిరీష, జుజ్జూరు దుర్గారావు, ఉప్పల రాజశేఖర్, ఎస్‌కె బాబ, కక్కిరాల నరేష్, ఏసు, రోశయ్య, రాజేష్, ప్రసాద్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగురు లబ్దిదారులకు గొర్రెల యూనిట్‌లు పంపిణీ



*అశ్వారావుపేట రూరల్, జూన్ 9 ప్రభాతవార్త:*

రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆరుగురు లబ్దిదారులకు శుక్రవారం గొర్రెల యూనిట్‌లను పంపిణీ చేయడం జరిగిందని మండల పశువైద్యాదికారిని డాక్టర్ స్వప్న పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా దమ్మపేటలో జరిగిన సంక్షేమ పథకాల సంబరాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెల పంపిణీ పథకం రెండో విడత పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ క్రమంలో మండలంలోని నారంవారిగూడెంకు చెందిన ఆరుగురు లబ్దిదారులకు 20 మేకలు, 1 మేక పోతు చొప్పున ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ రెండో విడతలో భాగంగా 11 ప్రాదమిక గొర్రెల పెంపకం దారుల సొసైటీల నుండి 357 మందిని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.

## 12న టుకే రన్

*మహబూబాబాద్, జూన్9, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 12న ఉదయం 6గంటలకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్‌లో ఎన్‌టిఆర్ స్టేడియం నుండి, మరిపెడ మండలంలో కార్గిల్‌సెంటర్ నుండి టుకే రన్ ప్రారంభమవుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు శుక్రవారం ఎర్కొన్నారు. ఈ ర్యాలీని విజయవంతం చేసేందుకు డోర్నకల్ నియోజకవర్గంలోని సంబందిత మండలాలైన డోర్నకల్, మరిపెడ, కురవి, దంతాలపల్లి, నర్సింహులపేట, తొర్రూరు పెద్దవరంగ మండలాలకు సంబందించిన 8,9,10, ఇంటర్మీడియెట్ విద్యార్థులు, మండలానికి సంబందించిన పిఈటి, పిడిలు ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపల్స్, ప్రధానోపాద్యాయులు చోరవ తీసుకొని విద్యార్థులతో సకాలంలో కార్గిల్‌సెంటర్‌కు చేరుకోవాలన్నారు. నియోజకవర్గమండలాలైన గూడూరు, కేసముద్రం, మహబూబాబాద్, నెల్లికుదురు, గంగారం, బయ్యారం, గార్లకు ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యాలు, పిడిలు, పిఈటిలు సకాలంలో ఎన్‌టిఆర్‌స్టేడియంకు చేసుకోని టుకే రన్‌ను విజయవంతం చేయాలని కోరారు.

# పోడు సాగుదారులందరికీ హక్కులు కల్పించాలి

### -రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అదికారం-సైనికుల్లా కార్యకర్తలు పనిచేయాలి



<u>కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 9</u>

ఏజెన్సీ ప్రాంతాలలో పోడు భూములు సాగుచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న పోడు సాగుదారులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని టిపిసిసి సభ్యులు వైరా నియోజకవర్గ నాయకులు దారావత్ రామ్మూర్తినాయక్ అన్నారు. కారేపల్లిలో శుక్రవారం రాష్ట్ర పిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల ఆద్వర్యంలో లీడర్ షిప్ డెవలప్‌మెంటు మిషన్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రామ్మూర్తి నాయక్ మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ తీసుకున్న నిర్ణయం మేరకు పోడు సాగుదారులకు అటవీ హక్కులను కల్పించాలన్నారు. అసెంబ్లీలో ఎంఎల్ఏల సాక్షిగా 11 లక్షల ఎకరాల భూమికి పట్టాలిస్తామని చెప్పిన ఈ ప్రభుత్వం గత ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను లాక్కోవటమేగాకుండా పోడు సాగుదారులపై అటవీ శాఖతో కలసి కక్ష సాధింపు ధోరణులు చేపట్టారన్నారు. 4లక్షల మందికి మాత్రమే హకు్క పత్రాలు ఇవ్వటానికి ప్రభుత్వం సిద్దమైందని మిగిలిన వారి పరిసి్థతి ఏంటని వారు ప్రశ్నించారు తెలంగాణ రాష్ట్రం కోసం ఆత్మబలిదానాలు చేసుకున్న కుటుంబాలకు ఎలాంటి పెన్షన్ లేకుండా ఇబ్బందుల పాలుచేస్తున్నారన్నారు నేడు కాంగ్రెస్ పార్టీ బలోపేతమైన నాయకత్వం చేపట్టే క్రమంలో నాయకులను తయారుచేసే క్రమంలో లీడర్ డెవలప్‌మెంటు మిషన్ ద్వారా ప్రతిభ ఉన్న వారిని గుర్తించి పార్టీ అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు ఏ విధంగా మేలు చేయబోతుందో వివరిస్తూ అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. నేడు బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని తెలుపుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విదానాలతో మద్య తరగతి నిరుపేద కుటుంబాలపై గ్యాస్ ధరల ప్రభావం తీవ్రంగా ఉందన్నారు. నేడు గ్రామాలలో ఆదాయం పేరుతో బెల్టు షాపులను ప్రోత్సహిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని తుంగలో తొక్కారని విమర్శించారు రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని పండించిన దాన్యానికి సరైన మార్కెట్ లేక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందనే ఆశాబావం వ్యక్తం చేసారు, కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల మాట్లాడుతూ రాహుల్ గాందీ ప్రకటించిన యూత్ డిక్లరేషన్ ప్రకటన ద్వారా యువకులలో ఆశలు రేకెత్తాయన్నారు. కాంగ్రెస్ హయాంలోనే నిరుద్యోగ రహిత రాష్ట్రంగా తెలంగాణాను తీర్చిదిద్దేందుకు సెంట్రలైజ్డ్ ఆన్‌లైన రిజిస్ట్రేషన్ పోర్టల్‌ను ఏర్పాటుచేస్తామన్నారు. యువకులకు ఎస్టీ, ఎస్సీ బిసి వర్గాల విద్యార్థులందరికీ ఫీజు రీయంబర్స్ మెంటుతో పాటు పాత బకాయిలు పూర్తి చెల్లిస్తారన్నారు. యువత భవితే కాంగ్రెస్ నినాదమని అమరుల ఆశయ సాధనే కాంగ్రెస లక్ష్యమన్నారు యూత్ డిక్లరేషన్‌కు సంబందించి కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఈసాల చాయాదేవి, మాజీ పోలంపల్లి సర్పంచ్ దారావత్ భద్రునాయక , సురేందర్ మణియార్, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, కారేపల్లి టౌన్ అధ్యక్షులు పోలగాని శ్రీను, మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు వాంకుడోతు గోపాల్‌నాయక్, ఓం ప్రకాష్ బూబ్, ఈసాల వెంకటేశ్వర్లు, రాజేష్ పురం గోవర్దన్, సంగు నాగయ్య, రాజు, బండి నాగేశ్వరరావు, గడ్డం శివ, ఇమ్మడి గురుప్రసాద్, శివాజీ, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రభుత్వం: ఎమ్మెల్యే



<u>వైరా,జూన్09,ప్రభాతవార్త:</u>

వైరాలో ఎన్‌విఎస్ గార్డెన్స్ నందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వం వారి వివిధ శాఖల ఆధ్వరనయంలో తెలంగాణ రాష్ట్ర ్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పధకాల సంబరాల్లో ముఖ్య అతిధులుగా వైరా ఎమ్మెల్యే రాములునాయక్, జిల్లా కలెక్టర్ విపి.గౌతమ్, జిల్లా అడిషనల్ కలెక్టర్ స్నేహలత ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ పధకాలు, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, కళ్యాణలక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు, గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టి వాటికి సంబంధించిన లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన బిసి కులవృత్తులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే, కలెక్టర్ లబ్దిదారులకు అందించారు. వెనుకబడిన తరగతులకు చెందిన కుల, చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న ప్రతిఒక్కరూ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునే లబ్దిదారులు కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుందన్నారు. సర్టిఫికెట్లు లేని వారి కోసం ప్రత్యేకంగా తహశీల్దార్ కార్యాలయాల్లో ఈ నెల12న స్పెషల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.సర్టిఫికెట్లు అందించి అక్కడే దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. గొర్రెల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్న గొల్ల, కురుములను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు గాను మొదటి విడతలో 16వేల మంది గొల్ల కురుములకు గొర్రెలను అందించడం జరిగిందన్నారు. అన్ని సామాజిక వర్గాల వారికి లబ్ది చేకూర్చుడంతో పాటు కుల, చేతి వృత్తులపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న వెనుకబడిన తరగతుల వారికి క్ష రూపాయలు ఆర్థిక చేయూతనందించి ఆసరాగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, మండలం స్పెషల్ ఆఫీసర్ జె.సత్యనారాయణ, బిసి వెల్ఫేర్ అధికారి జ్యోతి, తహశీల్దార్ అరుణ, ఎంపిడివో శ్రీదేవి, మున్సిపాల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, కొణిజర్ల తహశీల్దార్, నియోజకవర్గ ప్రతినిధులు, గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, రెవెన్యూ, వైద్య, మున్సిపాల్‌శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఆహ్వానం అందించిన గిరిజన నేతలు



<u>వైరా,జూన్09,ప్రభాతవార్త:</u>

ఈ నెల17న ఖమ్మం లకారం ట్యాంక్ బండ్‌పై గిరిజన సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు ఠానునాయక్ విగ్రహావిష్కరణ సందర్భంగా ఎమ్మెల్యే రాములునాయక్‌కు క్యాంపు కార్యాలయంలో గిరిజన సంఘా నేతలు ఆహ్వానించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ఆనాడు నిజాం నవాబు రజాకార్లు, భూస్వాముల ఆగడాలను ఠానునాయక్ కుటుంబం యావత్తు పోరాడి ప్రాణాలు ఇచ్చారని గుర్తు చేశారు. ఖమ్మం నగరం నడిబొడ్డున లకారం ట్యాంక్ బండ్‌పై విగ్రహావ్కిరణకు ప్రజలందరూ కదిలిరావాలని సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోతు బస్కి నాయక్, జరునపల భీముడు నాయక్, బానోతు రాజునాయక్, బానోతు రంజిత్‌నాయక్ పాల్గొన్నారు.

## రెండు కుట్టుమిషన్‌లు వితరణ




<u>వైరా,జూన్09,ప్రభాతవార్త:</u>

వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో లయన్ కొమ్మినేని శివ ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా వైరాకి చెందిన రాణికి కుట్టుమిషన్ అందించారు. లయన్ యనమదినద శ్రీను ఆర్థిక సహాయంతో వైరాకి చెందిన ఫణితి రమ్యకు కుట్టుమిషన్ అందించారు. ఈ కార్యక్రమంలో పిడిజి డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ క్లబ్ సభ్యులు ఇలా ప్రతిఒక్కరూ పుట్టినరోజున పేదలకి సర్వీస్ చేయడం అభినందనీయమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, లగడపాటి ప్రభాకర్‌రావు, క్లబ్ సెక్రటరీ తోటకూర శ్రీకాంత్, క్లబ్ ట్రెజరర్ గంగవరపు కిషన్, డాక్టర్ కృష్ణచైతన్య, డాక్టర్ రవిచంద్ర, వుంద్రు వరలక్ష్మి, వుయ్యూరు రామకృష్ణ, యనమదినద శ్రీను, గోపి తదితరులు పాల్గొన్నారు.




## పోలీస్ స్టేషన్‌కు వాటర్ కూలర్ వితరణ

<u>కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 9</u>

కారేపల్లి పోలీస్ స్టేషన్‌కు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కోటమైసమ్మ దేవాలయ ట్రస్టు బోర్డుచైర్మన్ పర్సా పట్టాబిరామారావు శుక్రవారం రూ. 20వేల విలువ చేసే వాటర్‌కూలర్‌ను వితరణగా అందజేసారు. వేసవి కాలంలో పోలీసు స్టేషన్‌కు వచ్చే ప్రజల కోసం చల్లని నీరు అందించే క్రమంలో తాము సహకారం అందిస్తున్నట్లు దాత పట్టాబిరామారావు తెలిపారు. పోలీసు స్టేషన్‌కు తాగునీటి సౌకర్యం కోసం వాటర్ కూలర్‌ను అందజేసిన పట్టాభిరామారావును కారేపల్లి ఎస్ఐ పుష్పాల రామారావుతో పాటు పలువురు అభినందించారు..

## వెలుగులోకి వచ్చిన గుత్తికోయల జనావాసాలు



<u>కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 9</u>

సంవత్సరాల తరబడి చీకటిలోనే నివసిస్తు వెలుగు కోసం చూస్తున్న గుత్తి కోయల జనావాసాలకు ఎట్టకేలకు సహృదయంతో వారి బాధలను అవగాహన చేసుకుని ఏదో ఒక మేలు చేయాలనే సంకల్పంతో ఎస్ఐ పుష్పాల రామారావు చేసిన కృషి ఫలితంగా నేడు ఆ కుటుంబాలు చీకటి నుండి వెలుగులోకి వచ్చాయి. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. సింగరేణి మండల పరిధిలోని ఎర్రబోడుకు 5కిమీ దూరంలో ఒక చిట్టడివిలో 15 సంవత్సరాల క్రితం ఆదివాసీ గొత్తికోయలు ఊటవాగు ప్రక్కన గూడెన్ని ఏరా ్పటుచేసుకున్నారు. భౌగొళికంగా కామేపల్లి మండలమైన ప్రతి నిత్యం వారు నిత్యావసరాలు ఉపాధి పనుల కోసం కాలిబాటన వస్తూ సమీపంలోని ఎర్రబోడునుండే పనులు చేసుకుంటూ ఉంటారు. వారికి విద్యుత్ సౌకర్యం లేక పడుతున్న ఇబ్బందులను ఎస్ఐ గమనించి సింగరేణి కాలరీస్ సంస్త దృష్టికి తీసుకెళ్లారు ఈ క్రమంలో జనరల్ మేనేజర్ ఎం షాలేము రాజుకు విజ్ఞప్తి చేయగా కార్పోరేట సోషల్ రెస్పాన్స్ బులిటిలో బాగంగా సుమారు రూ 80వేల వ్యయంతొ 3 సోలార్ వీధి దీపాలు ఏర్పాటుచేసారు. 15 సంవత్సరాల తరువాత ప్రధమంగా సోలారు వెలుగులురావడంతో 150 మంది జనాభా గల గొత్తికోయల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. ప్రజల కు మౌలిక సదుపాయాలు కల్పించాలనే భావన అదికారులలో కొరవడటం 15 ఏళ్లుగా వెలుగుకు నోచుకోని ఆ కుటుంబాల వ్యధను ఎస్ఐ కృషితో సింగరేణి సంస్త సహకారంతో సమస్య తీరటం పట్ల గొత్తి కోయలు ఎస్ఐకు కృతజ్ఞతలు తెలిపారు.

## లబ్దిదారులకు చెక్కులు అందజేత



<u>కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 9</u>

సింరేణి మండలానికి చెందిన పలువురు లబ్దిదారులకు శుక్రవారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కల్యాణలక్ష్మి, సిఎంఆర్ఎఫ్, షాదీముబారక్ ఇతర పథకాలకు సంబందించి మంజూరైన లబ్దిదారులకు చెక్కులను అందజేసారు ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర , ఎంపిపి మాలోతు శకుంతల, ఎంపిటిసిలు బానోతు రమేష్, ధర్మసోతు శంకర్, సర్పంచ్‌లు మాలోతు కిషోర్, ధర్మసోతు మౌనిక, బానోతు మారు సక్రు, బానోతు సక్రాం, నాయకులు అజ్మీర వీరన్న, సుడిగాలి భిక్షమయ ్య, సంత చైర్మన్ అడ్డగోడ అయిలయ్యా, మర ్సకట్ల రోశయ ్య, వాంకుడోతు నరేష్, జూపెలి రాము, సోషల్ మీడియా కన్వీనర్ రాంకిషోర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 12న తెలంగాణ రన్ ను విజయవంతం చేయండి : ఎమ్మెల్యే



సత్తుపల్లి, జూన్ 9, (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈనెల 12న సత్తుపల్లిలో తలపెట్టిన తెలంగాణ రన్ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు, టీచర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అన్ని వర్గాలకు చెందిన హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కూసంపూడి మహేష్ అధ్యక్షతన రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలో భాగంగా సంక్షేమ దినోత్సవం సందర్భంగా అన్ని శాఖల అధికారులు పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఉ త్సవాలలో భాగంగా ఈనెల 12న తెలంగాణ రన్ కార్యక్రమం స్థానిక జేవీఆర్ కళాశాల నుండి లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్‌హాలు వరకు నిర్వహించనున్న ఈ రన్ కు అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది మరియు అన్ని వర్గాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏసీపీ బొజ్జా రామానుజం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, మున్సిపల్ కమిషనర్ కె. సుజాత, డీసీసీబి డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, సత్తుపల్లి టౌన్ , రూరల్ సీఐలు టి. కరుణాకర్, హెచ్. హనోక్, ట్రేక్ ఇన్స్పెక్టర్ మనోహర్, రేంజర్ వెంకటేశ్వర్లు, ఏఓ శ్రీనివాస్, ఐసిడిఎస్ పీఓ కొండమ్మ, కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, గ్రాండ్ మౌలాలి, వీరవనేని రాధిక బాబి, షేక్. చాంద్‌పాషా, మల్లూరు పద్మావతి,కంటె లక్ష్మీ పలు శాఖలకు చెందిన అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## ఓసీ ఉద్యోగుల కాలనీ సమస్యలు పరిష్కరించండి



సత్తుపల్లి, జూన్ 9, (ప్రభాతవార్త): సత్తుపల్లి జేవీఆర్ ఓపెన్ కాస్టు గనిలో పనిచేస్తున్న ఉద్యోగుల నివాసం అయిన పీవీ. నర్సింహారావు కాలనీలోని పలు రకాల సమస్యలైన రోడ్లు, డ్రైనేజీలు, ఎస్‌టిపి తదితర సమస్యలను పరిష్కరించాలని కొత్తగూడెం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఏరియా ఉపాధ్యక్షులు ఎండి. రజాక్ ఉన్నతాధికారులను కోరారు. శుక్రవారం సత్తుపల్లి జేవీఆర్ ఓసీ ఉద్యోగుల పీవీ. నర్సింహారావు కాలనీని ఆయన సందర్శించి అక్కడ నివాసం ఉంటున్న ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా జేకె. ఓసీ నుండి వచ్చిన ఉద్యోగులకు ప్లాట్లు పెంచాలని, ఈపీసీసీ ఎస్‌పి నందు రెస్ట్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, క్యాంటిన్ సౌకర్యం ఏర్పాటు చేయాలని,వీటిపై జేవీఆర్‌ఓసీ పీవో వెంకటాచారి దృష్టికి రజాక్ తీసుకెళ్లగా, పీఓ సానుకూలంగా స్పందించి పనులు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కొత్తగూడెం కార్పొరేట్ నుండి జేవీఆర్ ఓసీకి బదిలీపై వచ్చిన ఉద్యోగులకు కార్పొరేట్ సీఆర్ క్లబ్ లో మెంబర్స్ ఉన్నవారికి బహుమతులను అందజేశారు. అలాగే జీవీఆర్ ఓసీలో పనిచేస్తున్న ఉద్యోగులకు వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ టీబీజీకెఎస్ వైస్ ప్రెసిడెంట్ సోమిరెడ్డి, జేవీఆర్ ఓసీ, టీబీజీకెఎస్ ఇంచార్జి ఫిట్ సెక్రటరీ ఉపేంద్ర చారి, క్రాంతి కుమార్, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ రమేష్ బాబు, బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి మాధవరెడ్డి, కిష్టారం ఫిట్ సెక్రటరీ జి. మురళీ, ఆ సంఘం నాయకులు ఎం. రమేష్, జేవీ. మోహన్, కె. వెంకటేశ్వర్లు, యూసఫ్; రమేష్, భరత్, రత్నాకర్ బాబు, కేవి .రావు, బాలాజీ, శ్రీనివాసచారి, కోటి, సందీప్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కిష్టారంలో వైద్య శిబిరం

సత్తుపల్లి, జూన్ 9, (ప్రభాతవార్త): సత్తుపల్లి మండలం, కిష్టారం ఓపెన్ కాస్టు పరిధిలోని కిష్టారం ఎస్సీ కాలనీలో శుక్రవారం ఉచిత వైద్యం శిబిరం నిర్వహించారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్ ఆదేశాల మేరకు సింగరేణి ప్రభావిత ప్రాంతాల మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఓసీ మేనేజర్ బుడగం రామకృష్ణ అన్నారు. ఈ శిబిరాన్ని డా. పర్సురామ్, వారి వైద్యం బృందం కలిసి గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన మందులను ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెట్టుమాల రేణుకా ఈశ్వర్, ఎంపీటీసీ పాలకుర్తి సునిత రాజు, టిబిజికెఎస్ కిష్టారం ఫిట్ సెక్రటరీ గద్దె మురళీ కృష్ణ, సంక్షేమ అధికారి విజయ్ సందీప్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో కేసీఆర్ సంక్షేమ ఫలాలు అందని ఇల్లు లేదు

### - లబ్దిదారులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే సండ్ర...



పెనుబల్లి, జూన్ 09, (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలు



అందని ఇల్లే లేదని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య స్పష్టం చేశారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సా వాల్లో భాగంగా శుక్రవారం పెనుబల్లిలోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో సంక్షేమ ఫలాల లబ్దిదారులతో సంక్షేమ దినోత్సవ వేడుకలను ఎమ్మెల్యే సండ్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంచి పనులు చేయటంలో తెలంగాణ ఉదాహరణంగా నిలిచిందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే సండ్ర రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహించేందుకు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రవేశపెట్టిన రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బీసీ కుల వృత్తుల సామాజిక ఆర్థిక అభివృద్ధి సాధించడం కోసం ప్రవేశపెట్టిన బీసీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం పథకంలో భాగంగా లబ్దిదారులకు ఎమ్మెల్యే చెక్కులను అందజేశారు. పేదింటి ఆడబిడ్డల పెళ్లి కానుకగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు చెక్కులను, చెక్కులతో పాటు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తన సొంత ఖర్చుతో చీరను బహూకరించారు. ప్రభుత్వ స్థలాల్లో కొన్నాళ్ళ క్రితం ఇళ్ళను నిర్మించుకున్న నిరుపేదలకు ఇళ్ళ స్థలాలను పంపిణీ చేశారు. అనంతరం సంక్షేమ ఫలాల లబ్దిదారులతో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహపంక్తి భోజనం చేశారు. ఈ



కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి విద్యాచందన, ఎంపిపి లక్కినేని అలేఖ్య, జిట్పీటీసి చెక్కిలాల మోహన్‌రావు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగాల వెంకటరావు, మండదపు అశోక్‌కుమార్, లక్కినేని వినీల్, కోటగిరి సుధాకర్‌బాబు, తహశీల్దార్ రమాదేవి, ఎంపిడిఓ మహాలక్ష్మితో పాటు కల్లూరు, వేంసూరు, తల్లాడ, పెనుబల్లి, సత్తుపల్లి మండలాల ఎంపిపిలు, జిట్పీటీసిలు, తహశీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

## బస్వాపురంలో ముగిసిన కంటి వైద్య శిబిరం

తల్లాడ, జూన్ 09, (ప్రభాతవార్త): మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో కంటి వైద్య శిబిరం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా సర్పంచ్ సూరంపల్లి లక్ష్మీనారాయణకు వైద్యాధికారులు డాక్టర్ రత్నమనోహర్, డాక్టర్ శ్రీను కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేద ప్రజలకు కంటి వైద్యశిబిరం ఎంతో దోహదపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం సునీత తదితరులు పాల్గొన్నారు.



# సత్తుపల్లి వార్త



## ఎస్ఎస్‌పాలెం నల్ల చెరువు వద్ద బతుకమ్మ సంబరాలు



సత్తుపల్లి, జూన్ 9, (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సత్తుపల్లి మండలం సదాశివునిపాలెం గ్రామం లో నల్ల చెరువు వద్ద చెరువుల పండుగ సందర్భంగా సర్పంచ్ తుమ్మూరు సరస్వతి దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురు వారం రాత్రి బతుకమ్మలతో మహిళలు, రైతులు పెద్ద ఎత్తున పాడుతూ సంబరాలు జరుపుకున్నారు. సబ్బండ వర్గాల వారితో స్నేహ పూర్వకంగా ఆట,పాటలు, కోలాటాలు, నృత్య ప్రదర్శనల అనంతరం అన్ని వర్గాల వారితో సామూహిక భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాలినేని వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ రామారావు, సెక్రటరీ ఉపేందర్, గ్రామ ప్రముఖులు సూర్య ప్రకాష్‌రెడ్డి, వినుకొండ వెంకటరామయ్య, తుమ్మూరు ప్రతాప్‌రెడ్డి, ఆళ్ల రమేష్, జక్కంపూడి సాంబశివరావు, గద్దల వెంకటేష్, పర్సా కృష్ణ, ఎం. సాంబశివరావు, మత్స్యశాఖ సంఘ సభ్యులు, గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి డిపోకు చేరుకున్న విలేజ్ బస్ ఆఫీసర్లు



సత్తుపల్లి, జూన్ 9, (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ డిపోలలో ఆర్టీసీ మేనేజింగ్ డైరక్టర్ సజ్జనార్ ప్రయోగాత్మకంగా విలేజ్ బస్ ఆఫీసర్లను శుక్రవారం నుండి పని చేసే విధంగా ఏర్పాట్లు చేయడంతో సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో 24 మంది విలేజ్ బస్ ఆఫీసర్లు శుక్రవారం నుండి విధులలో చేరారు. వీరందరికీ ఆర్టీసీ డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మీ అధ్యక్షతన శుక్రవారం విలేజ్ బస్ ఆఫీసర్ల ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా క ల్లూరు ఏసీపీ బొజ్జా రామానుజం హాజరై అన్ని డిపోలలో విలేజ ఆఫీసర్ల వ్యవస అమలు కావడం హర్షించ దగ్గ విషయమన్నారు. ఆర్టీసీ వారు అందించే రాయితీలను గ్రామాలలో ప్రజలకు వివరించడమే కాకుండా సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీని ఆదరించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆర్టీసీని ప్రజలకు చేరువ చేయడానికి విలేజర్ బస్ ఆఫీసర్ల వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతుందని ఏసీపీ రామానుజం అన్నారు. ఆర్టీసీ ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలకు వివరించడమే కాకుండా ప్రజల నుండి అందే వినతులను సైతం అధికారులకు వివరిస్తూ ప్రజలకు మరియు సంస్థకు వారధిగా విలేజ్ బస్ ఆఫీసర్లు పని చేయాలని మేనేజర్ రాజ్యలక్ష్మీ అన్నారు. అనంతరం ఏసీపీ రామానుజం, డిపో మేనేజర్ రాజ్యలక్ష్మీ గ్యారేజీలో మొక్కలు నాటి విలేజ్ బస్ ఆఫీర్లగా ఎంపికైన సిబ్బందికి కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీ, ఏపిఎం వెంకట నారాయణ, స్టేషన్ మేనేజర్ గద్దం శ్రీనివాస్, వెల్ఫేర్ కమిటీ సభ్యులు కిరణ్ బాబు, పలువురు ఏడీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## జేవీఆర్ డిగ్రీ కళాశాలలో అవతరణ ఉత్సవాలు



సత్తుపల్లి, జూన్ 9, (ప్రభాతవార్త): సత్తుపల్లి జలగం వెంకట్రావు డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ పొనెం రామచంద్రరావు అధ్యక్షతన రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జూన్ 2 నుంచి 8వ తేదీ వరకు కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ హైదరాబాదు వారి ఆదేశాల మేరకు సాంస్కృతిక విభాగాధిపతి కె. మధు ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, పేయింటింగ్, రంగోలి, నృత్యం, పాటల పోటీలు కళాశాలలో నిర్వహించడం జరిగింది. శుక్రవారం ముగింపు ఉత్సవాల సందర్భంగా పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులు సర్టిఫికెట్లు మరియు బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అ ధ్యాపకులు బంగారి, ఎం.రాంబాబు, డా. ఎం. మాధవి, శ్రీనివాస్ , సర్రె, సారంగపాణి, చెన్నారావు, రవి కుమార్, శ్రీనివాస్, సుహాసిని, రాజ్యలక్ష్మీ, విజయ్ కుమార్, రామకృష్ణ, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు

## -జిల్లాలో 22 పరీక్షా కేంద్రాలు -పరీక్షలకు హాజరు కానున్న 8405 మంది విద్యార్థులు

ప్రభాతవార్త, సూర్యాపేట

జిల్లాలో ఇంటర్మీడియెట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ నెల 12 నుండి 20 వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు అధికారులు జిల్లాలో 22 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం, వృత్తి విద్యా కోర్సుల విద్యార్థులు 8405 మంది పరీక్షలు రాయనున్నారు. హాల్‌టిక్కెట్లు ఇంటర్ బోర్డు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. హాల్ టిక్కెట్‌లో తప్పులు ఉంటే ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారిని సంప్రదించాలి. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రథమ సంవత్సరం పరీక్ష, మధ్యాహ్నం 2:30 గంటల నుండి 5:30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్ష జరగనుంది. చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్లు, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్‌ల నియామకం పూర్తి అయిందని, శిక్షణ కూడా ఇచ్చినట్లు జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి జానపాటి కృష్ణయ్య తెలిపారు. ఇన్విజిలేటర్లను కూడా నియమించినట్లు పేర్కొన్నారు. ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం రెగ్యులర్ కోర్సుల్లో 4615 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో 2553 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. వృత్తి విద్యాకోర్సులు ప్రథమ సంవత్సరంలో 747 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో 490 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. 2022-23 విద్యా సంవత్సరంలో సూర్యాపేట జిల్లాలో 59 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఫెయిలైన విద్యార్థులు మే నెలలో పరీక్ష ఫీజులు చెల్లించి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు రాసేందుకు సిద్ధమవుతున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు. నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు. ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులు తీసుకురాకూడదు. ఎండల దృష్ట్యా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా కేంద్రాల్లో మంచి నీరు, విద్యుత్ సౌకర్యం కల్పించామన్నారు. వైద్య సిబ్బంది కూడా అందుబాటులో ఉంటారన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో ఉంచి విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు, పరీక్షలు పకడ్బందీగా నిర్వహించనున్నట్లు డీఐఈవో కృష్ణయ్య తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు పూర్తి అయ్యాయి. ఈ నెల 5 నుండి 9 వరకు జిల్లా వ్యాప్తంగా ఆయా జూనియర్ కళాశాలల్లో ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయన్నారు. విద్యార్థుల ప్రాక్టికల్ మార్కులు కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు డీఐఈవో తెలిపారు. ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించనున్నందున విద్యార్థులంతా మంచిగా చదువుకుని ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా పరీక్షలు రాయాలని ఆయన అన్నారు. డీఈసీ సభ్యులు, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందం ఎప్పటికప్పుడు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయనున్నారు. కేంద్రాల్లో ఎలాంటి అవకతవకలు చోటుచేసుకున్నా అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇదిలా ఉండగా జూనియర్ కళాశాలలు వేసవి సెలవుల అనంతరం జూన్ 1న పునఃప్రారంభమయ్యాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. మే నెల 15న ఈ ప్రక్రియ ప్రారంభించారు. జిల్లాలో ఏడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. లెక్చరర్లు ఫ్లెక్సీలు, కరపత్రాలతో వారం రోజులుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరాలని కోరుతున్నారు. నాణ్యమైన విద్యనందించడంతో పాటు ఉచితంగా పుస్తకాల పంపిణీ, ఎంసెట్ కోచింగ్ కూడా ఇస్తున్నట్లు లెక్చరర్లు విద్యార్థులకు వివరిస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లాలోని ఏడు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 120 మంది విద్యార్థులు చేరినట్లు డీఐఈవో కృష్ణయ్య తెలిపారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంపుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం తరగతులు జరుగుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ల పెంపుకు ప్రిన్సిపాల్స్, లెక్చరర్లు ప్రచారం నిర్వహిస్తూ లక్ష్యసాధనకు కృషి చేస్తున్నారు.

# ఎస్సీ వర్గీకరణ సాధనకు ఛలో వలిగొండ



నకిరేకల్, జూన్ 9, ప్రభాతవార్త :

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధనకై ఈనెల 11న యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో జరిగే ఎంఎస్పి, ఎమ్మార్పిఎస్ అనుబంధ సంఘాల ఉమ్మడి నల్లగొండ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్పి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి కందుకూరి సోమన్న మాదిగ మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. శుక్రవారం నకిరేకల్ మండల కేంద్రంలోని డా. బిఆర్.అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మార్పిఎస్ నల్లగొండ జిల్లా ఇంచార్జి బోడ సునీల్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కరపత్ర ఆవిష్కరణకు హాజరై ఎంఎస్పి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి కందుకూరి సోమన్న మాదిగ కరపత్రాన్ని ఆవిష్కరించి వారు మాట్లాడుతూ స్వతంత్ర చరిత్రలో తమ హక్కులను సాధించుకునే యుద్ధ భూమిలో పట్టు విడవకుండా రాజీ పడకుండా పోరాడుతున్న ఏకైక చరిత్రను మాదిగలు మాత్రమే నిర్మించుకుంటారని మాదిగల పోరాటంలో దాగివున్న ధర్మం, మాదిగల డిమాండ్‌లో ఉన్న న్యాయం, మాదిగ దండోరా నాయకత్వం అనుసరిస్తున్నటువంటి వ్యూహం వల్ల ఉద్యమం సజీవంగా నిలబడుతుందని ఈ సందర్భంగా లక్ష్యసాధన కూడా చేరువవుతుందని వారు అన్నారు. ఈనెల 11న వలిగొండ మండల కేంద్రంలో జరిగే ఉమ్మడి నల్లగొండ మహాసభకు ముఖ్య అతిథిగా ఎమ్మెస్పి, ఎమార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అనేది డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయం రాజ్యాంగ ఫలాలుగా అందుతున్న ఎస్సీ రిజర్వేషన్లు ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు జనాబా ప్రాతిపదికన లభించాలి కానీ గత 75ఏళ్ళుగా రిజర్వేషన్లు అమలు జరగిన తీరును పరిశీలిస్తే ఎస్సీలలో ఒక మాల సామాజిక వర్గమే రిజర్వేషన్లలో సింహభాగం పొంది అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి రాగా మెజార్టీ జనాబా కలిగిన మాదిగ మరియు ఉపకులాలు రిజర్వేషన్లను అందుకోలేకపోయాయి. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు ఆమోదించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని దేశ అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసిన తర్వాత కూడా వర్గీకరణ బిల్లుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుకూలమని చెప్పిన కేసీఆర్ ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని వారు అన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పిఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున వేలాది మంది తరలివచ్చి ఈనెల 11న జరిగే ఉమ్మడి నల్లగొండ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి శంకర్ మాదిగ, ఎమ్మార్పిఎస్, ఎంఎస్పి నాయకులు వంగూరి ప్రసాద్ మాదిగ, కేతేపల్లి మండల అధ్యక్షులు పందిరి రమేష్ మాదిగ, కిన్నెర జానయ్య మాదిగ, శాలిగౌరారం మండల నాయకులు పోలేపాక దాస్ మాదిగ, జిల్లా లింగయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లకు తీవ్ర గాయాలు

నకిరేకల్, జూన్ 9, ప్రభాతవార్త:





నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో జరుగుతున్న తెలంగాణ సంక్షేమ సంబురాలు కార్యక్రమంలో పాల్గొనటానికి వస్తున్న క్రమంలో ఘోర రోడ్డు ప్రమాదంలో అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు తీవ్రంగా గాయపడ్డారు. దీనికి పూర్తి బాధ్యత స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వహించాలని నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ సంక్షేమ సంబురాలలో గొర్రెల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనటానికి అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు ఆర్ టి సి బస్సులో వస్తున్న క్రమంలో నార్కెట్‌పల్లి మండలం ఎపి లింగోటం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కాళ్ళు విరిగి, చేతులు విరిగి, పక్కెటెముకలు విరిగి తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి ఈ ప్రమాదం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. ప్రభుత్వ తమ హంగు ఆర్భాటాల కోసం ప్రతి కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్లను, ఆశావర్కర్లను వాడుకోవడం పరిపాటిగా మారింది. ఈ ప్రమాదంలో ఏమన్నా అయితే వారి కుటుంబాల పరిస్థితి ఎంది దీనికి ఎవరు బాధ్యులు వారిని బెదిరించి ఇలాంటి కార్యక్రమాలకు పిలిపించుకోవటం సమంజసమేనా అన్నారు. ఈ ప్రమాదానికి స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పూర్తి బాధ్యత వహించి తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించి ఎక్స్‌గ్రేషియ ప్రకటించి భయభ్రాంతులకు గురైన వారికి 6నెలలు జీతంతో కూడిన సెలవులు ప్రకటించాలని నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ డిమాండ్ చేశారు.




## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి



నేలకొండపల్లి, జూన్ 9 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ వెల్లడించారు. నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం కొంగర గ్రామం నందు కంటి వెలుగు శిబిరంను ఆగ్రామ సర్పంచ్ మాగి పుల్లయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ నేటి నుంచి సోమవారం వరకు మాత్రమే గ్రామంలో కంటి వెలుగు శిబిరం నిర్వహించనున్నారని ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకుని కంటి పరీక్షలు చేయించుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు డాక్టర్ మణిబాబు, పిఎంవోవో ప్రవీణ, గ్రామ ఉపసర్పంచ్ గణేశ్వర నర్సింహారావు, పంచాయతీ కార్యదర్శి శంకర్, హెచ్ఇవో వీరన్న, ఏఇవో అరవింద్, వివోఏ కన్నేటి నాగమణి, వివో గణేశ్వర నర్సమ్మ, ఏఎన్ఎం జ్యోతి, అంగన్‌వాడీ టీచర్, ఆశ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## లాల్యాతండాలో కంటివెలుగు శిబిరం ప్రారంభం

కామేపల్లి, జూన్ 9 ప్రభాతవార్త:

లాల్యాతండా గ్రామ పంచాయితీలో శుక్రవారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ మాలోత్ రామ్‌చందర్ ప్రారంభించారు. శిబిరాన్ని డాక్టర్ ఎన్.చందన, హెచ్ఈవో బి.దూప్‌సింగ్ సందర్శించి శిబిరం నిర్వహణ, గ్రామస్తుల హాజరు, కంటి అద్దాల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుగులోత్ గబ్రు నాయక్, పంచాయితీ కార్యదర్శి ధరావత్ చరణ్, ఉప సర్పంచ్ భూక్యా సునీతశ్రీరాములు, హెల్త్ సూపర్‌వైజర్ ఎం. రాజు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, పంచాయితీ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ధరణి పోర్టల్ పై ప్రత్యేక కార్యక్రమం

కామేపల్లి, జూన్ 9 ప్రభాతవార్త:

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు, సుపరిపాలన దినోత్సవంలో భాగంగా "ధరణి పోర్టల్" పై ప్రత్యేక కార్యక్రమం కామేపల్లి రైతు వేదికలో శనివారం ఉదయం 10:30గంటలకు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ కోట రవికుమార్ శుక్రవారం తెలిపారు. మండల పరిధిలోని సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు, ప్రజలు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పేదలకు వరం కళ్యాణలక్ష్మీ పథకం

కామేపల్లి, జూన్ 9 ప్రభాతవార్త :

కళ్యాణలక్ష్మీ పథకం పేదలకు వరమని కామేపల్లి మండలం ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ శుక్రవారం పేర్కొన్నారు. గ్రామానికి చెందిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. బతుకమ్మను ఎత్తుకొని సర్పంచ్ లూసి ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తీర్ధాల చిదంబరరావు, తహశీల్దార్ కోట రవికుమార్, ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## కారు ఢీ.... ఒకరికి తీవ్ర గాయాలు

**కామేపల్లి,**:జాస్తిపల్లి నుంచి ఖమ్మంకు మోటార్ సైకిల్‌పై చల్ల సాయికిరణ్ వెళ్లుతుండగా ఖమ్మం నుంచి ఇల్లందు వైపు వెళ్లుతున్న కారు వేగంగా వచ్చి పండితాపురం ఫంక్షన్ హాల్ వద్ద శుక్రవారం ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి.దీంతో కామేపల్లి 108 ఈఎంటి బొల్లు లింగ మూర్తి, ఫైలెట్ పోతనబోయిన సుధాకర్‌రావు అతనికి ప్రాథమిక చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు.

# జనం మెచ్చిన వారికే..

# కాంగ్రెస్ టిక్కెట్లు

## కర్నాటక ఫార్ములాయే ఇక్కడా అమలు
## ఆ ప్రముఖుడి జాబితా యదాతథం కాదట
## అధిష్ఠానం సర్వేతోనే అభ్యర్థికి అవకాశం






**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్‌లో హడావిడి మొదలయింది. సమరుథ్థలైన వారి అజమాయిషీ దాదాపు ఖాయమైపోవడంతో., ఇప్పటిదాకా స్తబ్దుగా ఉన్న శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలేస్తున్నది. ఆనందం కట్టలు తెంచుకుంటున్నది. కొంచెం అటు ఇటుగా ఈ సిగ్మెంట్‌లో ఉన్న 50వేల ఓట్లతో (గత ఎన్నికల గణాంకాల ఆధారంగా) ఈ పార్టీకి రోజురోజుకీ ఊపు పెరిగిపోతున్నది. సహజమైన ప్రభుత్వ వ్యతిరేకతకు తోడు ఓ కీలక జాయినింగు నేపథ్యం కూడా కాంగ్రెస్‌కి కొత్త ఊపిరులూదిందని చెప్పడం బహుశా ఏకపక్ష భావన కాకపోవచ్చు. ఇంతటి సానుకూలతల మధ్యన., కొన్ని అవాంతరాలూ పేట నియోజకవర్గ కాంగ్రెస్‌ని అతలాకుతలం చేస్తున్నాయి. పార్టీ అధికారంలో ఉన్నా., మూలనపడి మూల్గుతున్నా., అదే పార్టీని అంటిపెట్టుకుని మూడురంగుల కండువాలను చూసుకుంటూ., తమకూ ఓ నాటికి భవిష్యత్తు ఉంటుందనే ఆశతో కాలాన్ని నెడుతున్న ప్రథమ- ద్వితీయ-తృతీయ శ్రేణి నాయకులు కార్య కర్తలూ., ఈ పార్టీలో ఉన్నారనేది కొత్తగా చెప్ప క్కర్లేదు. వీళ్లే నిజమైన పునాదులు. ఇందులో ఎంఎల్‌ఎ టికెట్ ని ఆశించి పనిచేసేవారూ నలుగురైదుగురున్నారు. ఉంటారు కూడా అది ధర్మమే. ఐతే కేవలం ఈ క్యాడర్‌తోనే ఎన్నికల్ని సజావుగా నడిపేసి విజయాలు సాధించడం కూడా సాధ్యంకాదు. చమటోడ్చి ఇన్నాళ్ళూ శ్రమిస్తున్న వారికి ఈ వ్యాఖ్య రుచించదు కానీ., పెద్దమనసు చేసుకుని వీళ్ళు ప్రాక్టికల్‌గా ఆలోచిస్తే ఇది వాస్తవం. ఎందుకంటే ఎలక్షనంటే ఈరోజు ఎంత ప్రియమో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. రూ.కోట్లతోనే బండి నడిపించాలి. అందువల్ల ఆ సమయానికి ఎవరో ఒకరు ప్రత్యక్షమై డబ్బు సంచీలు దింపాల్సిందే. ఇవి లేకపోతే అసలు రంగమే ఉండదు. శ్రమిస్తున్న పాత క్యాడర్‌కి డబ్బు సంచులకు మధ్యన సంఘర్షణ ఇక్కడే మొదలవుతుంది. ప్రతీ సారీ ఇవే ఇబ్బందులు. పార్టీని నమ్ముకుని కష్టపడుతున్న వారివద్ద ఇంతటి ఆర్థిక స్థోమత ఉండదు. పైకం దండిగా ఉన్నవారు పెట్టుబడులు పెట్టినప్పుడు పెత్తనాన్ని ప్రతిఫలంగా ఆశిస్తారు. ఈ ఉపోద్ఘాతమంతా ఎందుకు చెబుతున్నామో ఇప్పటికే అర్థమై ఉంటుంది. సమర్థవంతమైన నాయకత్వపు అజమాయిషీలోకి నియోజకవర్గ కాంగ్రెస్ వెళ్ళిపోవడం దాదాపు ఖాయమైన వేళ., ఈ వాస్తవాలను ప్రస్తావించడం జరిగింది. ఎంఎల్‌ఎ టిక్కెట్లు ఆశిస్తూ దశాబ్దకాలంగా పనిచేస్తున్న వారు ఒకవైపు. గ్రామాల్లోని కార్యకర్తలు మరోవైపు. ఐతే ఇప్పుడు ఈ రెండు వర్గాలకూ కొత్త నాయకత్వం ఎదురుకాబోతున్నది. అన్నిరకాల హంగులూ ఈ నాయకతా వ్వనికి సహజంగానే ఉంటాయి. డబ్బు-దాబు., వగైరా వగైరా. అందువల్ల పార్టీ వ్యవస్థ దాదాపు వీళ్ళ చెప్పుచేతల్లోకి వెళ్ళిపోవడం జరుగుతుంది. "చూశారా మేము ఇన్నేళ్ళు కష్టపడితే., చివరికి ఎవరిదో పెత్తనం సాగుతున్నది" అంటూ పాత తరం బాధపడేరోజు మరెంతో దూరంలో లేదని చాలా మంది కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఆందోళన పడుతున్నారు. ఎంఎల్‌ఎ టిక్కెట్లు ఆశిస్తున్న వారిలో ఈ బాధ విపరీతంగా ఉన్నమాట బహిరంగమే. కానీ ఇలాంటి దుస్థితినుంచి కాంగ్రెస్ క్యాడర్‌ని రక్షించేందుకు పార్టీ అధిష్ఠానం సరికొత్త పంథాని అనుసరించ బోతున్నట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయ సమాచారం.

**ప్రజాభీష్టం మేరకే ఎంఎల్‌ఎ టిక్కెట్లు:**

కొత్తగా పార్టీ పగ్గాలను చేపట్టబోతున్న సమర్థ నాయకత్వపు జాబితానే, ఢిల్లీ వారు యదాతథంగా ఆమోదించేస్తారనే ప్రచారం నిజం కాదని తెలుస్తున్నది. ఈ సమర్థులు తమ సొంత డబ్బుని ఎన్నికోట్లు గుమ్మరించినా., నియోజకవర్గంలో అన్నివిధాలుగా యోగ్యులైన వారికోసం రహస్య అన్వేషణ సాగుతున్నట్లు తెలుస్తున్నది. ఈమేరకు జాతీయ స్థాయిలో నలుగురు సభ్యులు బృందం థరోగా సర్వే నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. అభ్యర్థుల ఎంపికలో కర్నాటక లో ఏదైతే పద్ధతిని పాటించారో., డబ్బుకి, పలుకుబడులకు తలొగ్గకుండా, క్యాడిండేట్ల విషయంలో ఎలా జాగ్రత్త పడ్డారో అశ్వారావుపేటతో పాటు తత్తిమా అన్ని నియోజకవర్గాల్లో అలానే ఉంటుందని అంటున్నారు. అంతే కాదు., ఈ కొత్త నాయకత్వానికి పాత తరానికి మధ్యన ఆరోగ్యకరమైన సంబంధాలు కొనసాగేందుకు కూడా స్వయానా కాంగ్రెస్ అత్యున్నత స్థాయి కమిటీ ఒకటి కొన్ని మార్గదర్శకాలు రూపొందించి, అందుకు ప్రత్యేకంగా అమలు కమిటీని కూడా ప్రతీ నియోజకర్గంలో ఉంచుతుందట. సగటు కార్యకర్తకి ఎప్పుడైనా ఎక్కడైనా లోటు జరిగితే, వారు ఈ కమిటీకి ఫిర్యాదుచేస్తే తక్షణ పరిష్కారం చూసేదిశగా సరికొత్త రాజకీయ ఏర్పాట్లుండబోతున్నట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల వారి సమాచారం. స్థూలంగా చెప్పేదేమంటే అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గపు కాంగ్రెస్ అభ్యర్థి ఫలానా అని ప్రకటింపబడలేదనేది సుస్పష్టం. "సమర్థవంతమైన నాయకత్వం" అనే పదాన్ని వాడినప్పుడు ఇప్పటిదాకా పార్టీని నడుపుతున్న వారు అసమరుథ్థలా అనే ప్రశ్న తలెత్తుతుంది. మా ఉద్దేశ్యం అది కాదు. ఆర్థికంగా-హార్థికంగా ప్రస్తుత ఎన్నికల సమరంలో అన్నిరకాలుగా సమర్థించుకుని, సమన్వయపరచుకుని ముందుకు సాగించగలిగే వారని., స్వయంగా కాంగ్రెస్ పార్టీనే వీరిని ఎంపిక చేసుకుంది కాబట్టి అలా అనాల్సివచ్చింది తప్ప., ఇది మా కితాబు మాత్రం కాదు.

## అన్ని వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

**-పినపాక నియోజకవర్గ సంక్షేమ సంబరాల్లో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా**

**-ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్9ః**

అన్ని వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాల ప్రజలు కోరుకుంటున్నారని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పినపాక నియోజకవర్గ సంక్షేమ సంబురాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు రాజకీయాలకు అతీతంగా అందరికీ సంక్షేమ ఫలాలు అందించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దళిత బంధు పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ.10లక్షలు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ప్రభుత్వ సహకారంతో వివిధ వ్యాపారాలు చేసుకుని జీవితంలో ఎదగాలని సంకల్పంతో తోడ్పాటు అందించేందుకు అనేక చర్యలు తీసుకుటుందని అన్నారు. అనంతరం గొల్ల కురుమలకు గొర్రెలు, కులవృతుల వారికి రూ. 1లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రేపటి గ్రూప్I పరీక్షకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు

**- 22 పరీక్షా కేంద్రాల్లో**

**8851 మంది అభ్యర్థులు**

**- జిల్లా ఎస్పీ వినీత్**



**కొత్తగూడెం క్రైం, జూన్ 9 – ప్రభాతవార్త:**

ఈ నెల 11వ తేదీన జరిగే టీఎస్పీఎస్సీ వారు నిర్వహించబోయే గ్రూప్ 1 పరీక్షకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయాలని జిల్లా పోలీస్ అధికారులకు ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాలు జారీ చేశారు. పరీక్ష నిర్వహించడానికి విధులు నిర్వర్తించే అన్ని శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. పరీక్షా కేంద్రాల చుట్టూ 100 మీటర్ల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, బూట్లు ధరించి వస్తే పరీక్షా కేంద్రంలోకి అనుమతించమని అన్నారు. అక్కడికి వచ్చాక హడావిడి చేయకుండా ముందుగానే చెప్పులు ధరించి రావాలని, ఉదయం 10.30 గంటలకు నుంచి మద్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష ఉంటుందని, ఉదయం 8.30 గంటల నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులను అనుమతిస్తారని అన్నారు. 10.15 గంటలు దాటితే అభ్యర్థులను అనుమతించమని అన్నారు. గేట్లు మూసేసానతరన్నారు. ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతి ఉండదని చెప్పారు. పరీక్షా సమయం ముగిసిన తర్వాత మాత్రమే అభ్యర్థులను పరీక్ష గది నుంచి బయటికి పంపుతారని, ఈ నియమ నిబంధనలను పాటిస్తూ సరైన సమయానికి పరీక్షా కేంద్రానికి హాజరై ప్రశాంతంగా పరీక్ష రాసి విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఎస్పీ ఆకాంక్షించారు.

